
# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేయుటకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 355, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -28 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad





### ముందస్తు షరతులు లేకుండా ఉక్రెయిన్ తో
## చర్చలకు సిద్ధమన్న రష్యా అధ్యక్షుడు పుతిన్

ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్న అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్‌కఫ్‌తో ఈ విషయాన్ని తెలిపినట్లు క్రెమ్లిన్ వర్గాలు వెల్లడి

యుద్ధం ముగించేందుకు చర్చల కోసం ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులకు పాల్పడటంపై డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేశారు

2లో



## కర్రెగుట్టల్లో భారీ సొరంగం..
## జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు

వెయ్యి మంది తలదాచుకునేందుకు వీలుగా దీని నిర్మాణం

ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దు కర్రెగుట్టల్లో ఆరోరోజూ భద్రతా దళాల కూంబింగ్

కొన్ని నెలల పాటు మావోయిస్టులు

ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తింపు



2

### బీఆర్ఎస్ ఏకైక ఎజెండా తెలంగాణే..
### 25 ఏళ్ల ప్రస్థానంలో ఇదే మా నిబద్ధత: కేటీఆర్

- పార్టీ 25 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని తెలంగాణ భవన్‌లో జెండా ఆవిష్కరణ
- అమరవీరులు, ఉద్యమ నేతలకు నివాళులు



### నిజాయితీ, నైపుణ్యం, నిబద్ధత ఇవే మన విజయం

అవినీతి రహిత రాజకీయాలే మా బలం

### ప్రధాని రాక వేళ మారుతున్న
# చంద్రబాబు లెక్కలు

## రాజధాని అమరావతి కేంద్రంగా కీలక నిర్ణయాలు..!!

- ప్రధాని మోదీ మే 2న అమరావతి పర్యటన షెడ్యూల్ ఖరారైంది
- ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు పూర్తి
- రైతులు ప్రధానికి అరుదైన స్వాగతం పలికేందుకు సిద్ధం
- తాజాగా ఢిల్లీలో ప్రధానితో సీఎం చంద్రబాబు కలిసిన సమయంలో అమరావతి ప్రణాళికలను వివరించారు
- పీఎం మోదీ అమరావతిలో జపాన్ 'మియావాకి' విధానం అమలు చేయాలి





అమరావతి: రాజధాని అమరావతి కేంద్రంగా కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి. అమరావతి పనుల ప్రారంభం కోసం ప్రధాని మోదీ మే 2న రానున్నారు. ఇందు కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. రోడ్ షో ఏర్పాటు చేసారు. రైతులు ప్రధానికి అరుదైన స్వాగతం పలికేందుకు సిద్ధం అవుతున్నారు. ప్రధాని సభలో అమరావతి రైతులకు ప్రత్యేకంగా అవకాశం కల్పిస్తున్నారు. బహిరంగ సభలోనూ ప్రధాని ప్రసంగించనున్నారు. కాగా, ప్రధాని పర్యటన వేళ రాజధాని లో చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. కొత్త లెక్కలతో ముందుకు వెళ్తున్నారు.

**ప్రధాని రాక వేళ**

ప్రధాని మోదీ మే 2న అమరావతి పర్యటన షెడ్యూల్ ఖరారైంది. తాజాగా ఢిల్లీలో ప్రధానితో సీఎం చంద్రబాబు కలిసిన సమయంలో అమరావతి ప్రణాళికలను వివరించారు. ఆ సమయంలోనే పీఎం మోదీ అమరావతిలో జపాన్ 'మియావాకి' విధానం అమలు చేయాలని సూచించారు. ఇక, ఇటు అమరావతి విస్తరణకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పుడున్న 54 వేల ఎకరాలకు తోడు అద నంగా 44,676 ఎకరాలు సమీకరించనున్నారు. దీనికోసం మూడు మండలాల పరిధిలో 11 గ్రామాలను గుర్తించారు. కొత్తగా సేకరించే గ్రామాలతో కలిపి రాజధాని ప్రాంతం మొత్తం లక్ష ఎక రాలకు చేరుకుంటుంది. వారం రోజుల్లో నోటిఫికేషన్ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేశారు. గుంటూ రు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు మిగతా..2లో

### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో
## తమిళనాడు నేత రాధాకృష్ణన్ భేటీ

### ..'కరుంగాలి కంబు' బహుకరణ

**పవన్ కల్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తమిళనాడు నేత రాధాకృష్ణన్**

**పర్యావరణ పరిరక్షణ పోరాటాలను పవన్‌తో పంచుకున్న రాధాకృష్ణన్**




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో తమిళనాడుకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, రచయిత, పర్యావరణ పోరాట నేత కె.ఎస్. రాధాకృష్ణన్ శనివారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వర్తమాన తమిళనాడు రాజకీయాలు, భాషా సంస్కృతి, పర్యావరణ పరిరక్షణ సంబంధిత అంశాలపై చర్చించారు. పర్యావరణ పరమైన విషయాల్లో, రైతాంగ పోరాటం, కన్నగి ఆలయం విషయమై మిగతా..2లో

## సింధూ ఒప్పందం
## నిలిపివేత సాధ్యమే..

### ఆర్టికల్ 62 ఏం చెబుతుంది..?

- ఐసీజే తలుపు తట్టినా పాక్‌కు షాక్ తప్పదా..!
- సింధూ జలాల ఒప్పందంలో సస్పెన్షన్ కు సంబంధించి స్పష్టమైన నిబంధనలు ఏమీ లేవు
- ఆర్టికల్ 12 ప్రకారం.. ఒప్పందానికి సవరణలు, ఇరుదేశాల ఆమోదంతో పూర్తిగా



**రద్దు మాత్రమే సాధ్యం**

ఢిల్లీ: జమ్మూకశ్మీర్ పహల్గాం ప్రాంతంలో ఉగ్రదాడిలో 26 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనను భారత ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. మిగతా..2లో



2

### భారత్, హిందువులపై మరోసారి విషం చిమ్మిన పాక్ ఆర్మీ చీఫ్

- దాయాది దేశంపై చర్చలకు ఉపక్రమించిన భారత్
- భారత్‌పై విషం చిమ్ముతున్న పాక్ నేతలు
- మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేసిన పాక్ ఆర్మీ చీఫ్ అసిం మునీర్

### భారతీయుడి రక్తం
## మరిగిపోతుంది..




- 'కశ్మీర్‌ను నాశనం చేసేందుకే ఉగ్రవాదుల దాడి
- ప్రపంచం మొత్తం 140 కోట్ల భారతీయులతో కలిసి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మా పోరాటానికి మద్దతుగా ఉంది

ఢిల్లీ: జమ్ముకశ్మీర్‌లో పహల్గాం దాడి ఘటన తర్వాత ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుందన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. ఈ దాడి సూత్రధారులకు కఠినమైన.. వారు ఊహించని శిక్ష పడుతుందని హెచ్చరించారు. అలాగే, మిగతా..2లో



వివరాలు 2లో..

## దక్షిణాదిలో కూడా బీజేపీ జెండా ఎగరేస్తాం!

- ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులలో అధికారంలోకి వస్తాం
- దక్షిణ భారతదేశానికి ప్రధాని మోదీ నేతృత్వంలో ఎలాంటి అన్యాయం జరగదు
- ప్రధాని మోదీ పేద కుటుంబం నుంచి వచ్చారు

## ఆ వరుసలో టీడీపీ, బీఆర్ఎస్ ముందుంటాయి

### రాజకీయాల్లో ప్రాంతీయ పార్టీలు ఎన్నో పుట్టాయి..
## కానీ.. కాలగర్భంలో కలిసిపోయాయి..

**ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను బలోపేతం చేసిన సభలు**




అమరావతి/హైదరాబాద్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు వారి ఆత్మగౌరవం నినాదంతో ఎన్టీఆర్ పార్టీని స్థాపిస్తే.. టీడీపీ ప్రభంజనం సృష్టించింది. తెలంగాణ ఆత్మగౌరవం , ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షతో పార్టీని స్థాపించి చరిత్ర సృష్టించింది బీఆర్ఎస్. గులాబీ పార్టీదీ తిరుగులేని చరిత్రే. తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో ఈ రెండు పార్టీలూ సుదీర్ఘకాలం మనుగడలో ఉన్నాయి. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని నమ్మే కేసీఆర్.. ఈసారి రెట్టించిన ఉత్సాహంతో గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాంతీయ పార్టీలు ఎన్నో పుట్టాయి. కానీ.. కాలగర్భంలో కలిసిపోయాయి. సుదీర్ఘకాలంపాటు ఒక ప్రాంతీయ పార్టీ జయాపజయాల్ని తట్టుకుని నిలబడింది అంటే.. ఆ వరుసలో టీడీపీ, బీఆర్ఎస్ ముందుంటాయి. తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో 1982 మార్చి 29న టీడీపీని మిగతా..2లో

# విశాఖపట్నం ఏపీకి
# గేమ్ ఛేంజర్ అవుతుంది

## మెట్రో రైలు ప్రాజెక్టు త్వరలో ప్రారంభం

- రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో విశాఖపట్నంలో గణనీయమైన మార్పులు
- రాష్ట్రం స్వర్ణాంధ్ర 2047 విజన్ సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుంది
- నగరం ఇప్పటికే ఆర్థిక రాజధానిగా, జ్ఞాన కేంద్రంగా రూపాంతరం చెందింది
- "విశాఖపట్నం ఒక ముఖ్యమైన నగరం. దీనికి ముందు ముందు ఉజ్వల భవిష్యత్తు ఉంది"



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక తలసరి ఆదాయం కలిగిన నగరంగా గుర్తింపు పొందిన విశాఖపట్నం, రాష్ట్రం స్వర్ణాంధ్ర 2047 విజన్ సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంచనా వేశారు. ఆంధ్రా మెడికల్ కాలేజీ శతాబ్ది భవనాన్ని ప్రారంభిస్తూ, వైజాగ్ నగరానికి తన వద్ద ఉన్న ప్రతిష్ఠాత్మక అభివృద్ధి ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. నగరం ఇప్పటికే ఆర్థిక రాజధానిగా, జ్ఞాన కేంద్రంగా రూపాంతరం చెందిందని ఆయన హైలెట్ చేశారు. ముఖ్యమంత్రి తన ప్రసంగంలో.. భోగాపురం విమానాశ్రయం దాదాపుగా పూర్తవుతుండటం, మెట్రో రైలు ప్రాజెక్టు త్వరలో ప్రారంభం కావడం వంటి కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను హైలెట్ చేశారు. ఇవి షెడ్యూల్ ప్రకారం మిగతా..2లో

# నిజాయితీ, నైపుణ్యం, నిబద్ధత ఇవే మన విజయం

తమిళనాడు: తమిళనాడులో వెట్రి కళగం పార్టీ నిర్వహించిన బూత్ స్థాయి సమావేశం ఎంతో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా పార్టీ అధినేత, ప్రముఖ నటుడు దళపతి విజయ్ ప్రసంగిస్తూ, అవినీతి రహిత రాజకీయాలే తమ బలం అని గర్వంగా ప్రకటించారు. గతంలో పలువురు నేతలు ప్రజలను అబద్ధాలతో మోసం చేసి అధికారాన్ని చేజిక్కించుకున్నారని విజయ్ విమర్శించారు. 'ఇకపై అలాంటి మోసాలను తట్టుకోము. ప్రజల నమ్మకాన్ని ద్రోహించబోము' అని ఆయన ధైర్యంగా వెల్లడించారు.

క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలి

విజయ్ స్పష్టం చేసిన మరో కీలక అంశం ఎలక్షన్ ఫీల్డ్ వర్క్ ప్రాముఖ్యత. 'ప్రజల నమ్మకాన్ని గెలవాలంటే మాటలు చాలవు, మనం నడచుకునే తీరే మాకు బలంగా ఉండాలి' అని విజయ్ చెప్పారు. ప్రజలతో ప్రత్యక్షంగా కలసి వారి సమస్యలను తెలుసుకొని, వాటికి పరిష్కార మార్గాలు చూపడమే నిజమైన నాయకత్వం అని వివరించారు. అవినీతి లేని నిస్సహాయ రాజకీయాలు తమ లక్ష్యమని, ప్రజల అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

నిజాయితీ, నైపుణ్యం, నిబద్ధత ఇవే మన విజయం

ప్రజల మనసుల్లో విశ్వాసం పొందేందుకు ఒక పార్టీ దగ్గర అవసరమైన మూడు ముఖ్యమైన అంశాలు – నిజాయితీ, నైపుణ్యం, నిబద్ధత అని విజయ్ స్పష్టం చేశారు. 'ఈ మూడు గుణాల వల్లే మన విజయాన్ని ఏదీ ఆపలేను. మన దారిలో ఎలాంటి అడ్డంకులు వచ్చినా అధిగమించగలం' అని ఆయన ధీమాగా పేర్కొన్నారు. ఈ మాటలు కార్యకర్తల మధ్య కొత్త ఉత్సాహాన్ని నింపాయి. చివరగా విజయ్, ప్రజల కోసం అవినీతి రహిత, పారదర్శక పాలన అందించాలన్న సంకల్పాన్ని పునరుద్ఘాటించారు.

## ముందస్తు షరతులు లేకుండా ఉక్రెయిన్ తో చర్చలకు సిద్ధమన్న రష్యా అధ్యక్షుడు పుతిన్

ఢిల్లీ: ఉక్రెయిన్‌తో ముందస్తు షరతులు లేకుండా చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్న అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్‌కఫ్‌తో ఈ విషయాన్ని తెలిపినట్లు క్రెమ్లిన్ వర్గాలు వెల్లడించాయి. ఉక్రెయిన్‌తో చర్చలకు సంబంధించిన విషయాన్ని పుతిన్ అనేకమార్లు స్పష్టం చేశారని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్ర పెస్కోవ్ తెలిపారు. యుద్ధం ముగించేందుకు చర్చల కోసం ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులకు పాల్పడటంపై డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేశారు. ఉక్రెయిన్‌లోని నివాస ప్రాంతాలపై రష్యా సైన్యం దాడులు చేస్తుండటం చూస్తుంటే పుతిన్ యుద్ధం ఆపడానికి సిద్ధంగా లేరని అనిపిస్తోందన్నారు. అనేకమంది ప్రజలు చనిపోతున్నారని, మాస్కోపై మరిన్ని ఆంక్షలపై ఆలోచించక తప్పదని అన్నారు. రోమ్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ తర్వాత సొంత సోషల్ మీడియా వేదికపై ట్రంప్ ఈ విధంగా స్పందించారు.భీకర దాడులను ఆపాలని, ఇప్పటికైనా శాంతి ఒప్పందం చేసుకోవాలని పుతిన్‌కు ట్రంప్ సూచించిన నేపథ్యంలో కొద్దిగంటల్లోనే మాస్కో నుంచి సానుకూల స్పందన రావడం విశేషం.

## భారత్, హిందువులపై మరోసారి విషం చిమ్మిన పాక్ ఆర్మీ చీఫ్

ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ దాయాది దేశంపై చర్యలకు ఉపక్రమించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పాక్ నేతలు భారత్‌పై విషం చిమ్ముతూనే ఉన్నారు. తాజాగా పాక్ ఆర్మీ చీఫ్ అసిం మునీర్ భారత్‌పై మరోసారి అక్కసు వెళ్లగక్కారు. రెండు దేశాల మధ్య సిద్ధాంత ప్రస్తావనను తీసుకువస్తూ.. అన్ని అంశాల్లో హిందూ, ముస్లింలు వేర్వేరని వ్యాఖ్యానించారు. మతం, ఆచారాలు, సంప్రదాయాలు, ఆలోచనలు, ఆకాంక్షల్లో హిందూ, ముస్లింలు వేర్వేరని పేర్కొన్న అసిం మునీర్.. వాటి ఆధారంగానే రెండు దేశాలు ఉండాలనే భావన ఏర్పడిందన్నారు. పాకిస్థాన్ ఏర్పాటుకు పూర్వీకులు ఎన్నో త్యాగాలు చేశారని, వాటిని ఎలా కాపాడుకోవాలో తమకు తెలుసునని ఆయన అన్నారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్థాన్ మిలటరీ అకాడమీ పాసింగ్ ఔట్ పరేడ్‌లో అసిం మునీర్ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకు ముందు ప్రవాస పాకిస్థానీల తొలి సదస్సులో కూడా మునీర్ ఇదే తరహాలో వ్యాఖ్యలు చేశారు. మనది ఒక దేశం కాదని, రెండు దేశాలు అని అన్నారు. కశ్మీర్ తమ జీవనాడి లాంటిదని ఆయన వ్యాఖ్యానించారు. ఇలా ఆయన వ్యాఖ్యానించిన కొన్ని రోజుల్లోనే పహల్గామ్‌లో ఉగ్రదాడి జరగడం గమనార్హం.

# కర్రెగుట్టల్లో భారీ సొరంగం.. జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు

చర్ల: ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దు కర్రెగుట్టల్లో ఆరోరోజూ భద్రతా దళాల కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం ఇక్కడి అడవుల్లో ముమ్మరంగా గాలింపు చేపట్టారు. కర్రెగుట్టలను అన్నివైపుల నుంచి చుట్టుముట్టారు. ఈక్రమంలో భద్రతా బలగాలు భారీ సొరంగాన్ని గుర్తించాయి. వెయ్యి మంది తలదాచుకునేందుకు వీలుగా దీని నిర్మాణం ఉంది. లోపల పెద్ద మైదానంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలున్నట్లు సమాచారం. కొన్ని నెలల పాటు మావోయిస్టులు ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించారు. కొండల్లో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గురయ్యారని, వారి పరిస్థితి విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. మరోవైపు నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా మావోయిస్టులు ఇప్పుడు ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చని చెబుతున్నారు. మావోయిస్టులు ప్రస్తుతం దాక్కున్న అన్ని కొండలను చుట్టుముట్టే వరకు ఈ ఆపరేషన్ కొనసాగించాలని ప్రభుత్వం, భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది. రుద్రారం వరకు 90 కి.మీ. పొడవున ఉన్న కర్రెగుట్టలను తమ అధీనంలోకి తెచ్చుకునేందుకు వేల సంఖ్యలో బలగాలు జల్లెడ పడుతూ కొండలపైకి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అతి కష్టం మీద శనివారం సాయంత్రం కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. శనివారం భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతిచెందినట్లుగా విస్తృత ప్రచారం సాగినప్పటికీ అధికారులు నిర్ధరించలేదు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో తమిళనాడు నేత రాధాకృష్ణన్ భేటీ

మొదటి పేజీ తరువాయి



రైతాంగ పోరాటం, కన్నగి ఆలయం విషయమై కేరళ ప్రభుత్వంతో సాగిన న్యాయ పోరాటంలో తన పాత్రను రాధాకృష్ణన్ పవన్‌కు తెలియజేశారు. పశ్చిమ కనుమలలో పర్యావరణ పరిరక్షణకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో చేసిన పోరాటాన్ని వివరించారు. ఈ సందర్భంగా రాజకీయంగా తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత కరుణానిధి, నెడుమారన్, ఈవీకే సంపత్ లాంటి నాయకులతో ఉన్న అనుబంధాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌ను సత్కరించి 'కరుంగాలి కంబు'ను రాధాకృష్ణన్ బహుకరించారు. కరుంగాలి కంబుకి ఇరువైపులా పవిత్రమైన పంచలోహాలతో కూడిన క్యాప్స్ ఉంటాయని ఆయన తెలిపారు. కాగా, ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.


# విశాఖపట్నం ఏపీకి గేమ్ ఛేంజర్ అవుతుంది

మొదటి పేజీ తరువాయి



కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను హైలైట్ చేశారు. ఇవి షెడ్యూల్ ప్రకారం పూర్తవుతాయని ఆయన హామీ ఇచ్చారు. గూగుల్, టాటా వంటి ప్రపంచ దిగ్గజాలతో సాంకేతిక పురోగతులు, వ్యూహాత్మక సహకారాల ద్వారా రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో విశాఖపట్నంలో గణనీయమైన మార్పులను ఆయన అంచనా వేశారు. కింగ్ జార్జ్ హాస్పిటల్ (కెజిహెచ్) ను ఎయిమ్స్ ప్రమాణాలకు పెంచాలని, రూ.60 కోట్ల పెట్టుబడితో లెవల్–2 క్యాన్సర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అనకాపల్లిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్) ప్రారంభించబడుతుందని తెలిపారు. "విశాఖపట్నం ఒక ముఖ్యమైన నగరం. దీనికి ముందు ముందు ఉజ్వల భవిష్యత్తు ఉంది" అని ఆయన ప్రకటించారు, ప్రశాంతతకు ప్రసిద్ధి చెందిన ఈ నగరంలో ప్రతి ఒక్కరూ నివసించాలని కోరుకుంటారని అన్నారు. అంబేద్కర్, అబ్దుల్ కలాం, ఎన్టీఆర్ వంటి వ్యక్తుల దార్శనిక నాయకత్వం నుండి ప్రేరణ పొంది, పి–4 విధానం, స్వర్ణాంధ్ర 2047 వేదిక ద్వారా రాష్ట్ర పురోగతికి తన నిబద్ధతను సీఎం పునరుద్ఘాటించారు. కొత్తగా నిర్మించిన సెంటీనరీ భవన సముదాయాన్ని చంద్రబాబు నాయుడు పరిశీలించారు. భారతదేశంలోని పురాతన సంస్థలలో ఒకటైన ఆంధ్రా మెడికల్ కాలేజీకి అత్యాధునిక సౌకర్యాన్ని సృష్టించడంలో దాతలు, పూర్వ విద్యార్థుల సమిష్టి కృషిని ఆయన ప్రశంసించారు.

# ప్రధాని రాక వేళ మారుతున్న చంద్రబాబు లెక్కలు



మొదటి పేజీ తరువాయి

గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్ల సమీకరణకు నోటిఫికేషన్ ఇవ్వగానే సిఆర్‌డిఏ సమీకరణ ప్రక్రియ చేపట్టనుంది.

### ప్రధానితో భేటీ

అమరావతి రాజధానిగా ప్రకటించిన సమయంలో 2015లో తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాల పరిధిలో ప్రస్తుత రాజధానిగా నిర్ణయించిన ప్రాంతంలో సమీకరించిన భూముల్లో రైతులకు ఇప్పటి వరకూ ప్లాట్లు అభివృద్ధి చేసి ఇవ్వలేదు. కొత్తగా మరోసారి పూలింగు అంటే రైతుల్లో ఆందోళన మొదలైంది. ఇన్నర్ రింగురోడ్డుకు ఆనుకుని ఉన్న అన్ని ప్రాంతాలతోపాటు, ఎర్రుపాలెం, నంబూరు రైల్వేలైన్‌కు అవసరమైన భూములను కలిపి సమీకరణ చేయనున్నారు. ఇటీవల మంత్రి నారాయణ రాజధాని చుట్టుపక్కల స్మార్ట్ ఇండ్రస్టీస్ ఏర్పాటుకు భూ సమీకరణ చేస్తామని, ప్రజలు అంగీకరించకపోతే సేకరణకు వెళతామనీ ప్రకటించారు. ఆయన అన్నదే తడవుగా పూలింగు పరిధిలోకి వచ్చే గ్రామాల్లో కూటమి పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు సమావేశాలు ఏర్పాటు చేశారు.

అభ్యంతరాలున్నా రైతులందరూ అంగీకరించినట్లు ప్రకటించారు. కొత్తగా పూలింగు చేపట్టబోయే గ్రామాల్లో తుళ్లూరు మండల పరిధిలోని హరిశ్చంద్రాపురం, వడ్డమాను రెవెన్యూ గ్రామాలను పూర్తిగా చేర్చారు.



### 11 గ్రామాల పరిధిలో

హరిశ్చంద్రాపురంలో 2,429 ఎకరాలు, వడ్డమానులో 1,937 ఎకరాలను సమీకరించనున్నారు. పెద రిమిలో 6,513 ఎకరాలు తీసుకోనున్నారు. అమరావతి మండల పరిధిలోని వైకుంఠపురంలో 3,360 ఎకరాలు, ఎండ్రాయిలో 2,167, కర్లపూడిలో 2,947, మోతడకలో 2,345, నిడుముక్కలలో 2,013 ఎకరాలు సమీకరణ కింద తీసుకోనున్నారు. తాడికొండ మండల పరిధిలో తాడికొండలో 12,797 ఎకరాలు సమీకరణ పద్ధతిలో తీసుకోనున్నారు. కంతేరులో 3,671, మంగళగిరి మండలం కాజలో 4,492 ఎకరాలు మొత్తం 44,676 ఎకరాలు సమీకరణ కింద తీసుకునేందుకు రంగం సిద్ధం చేశారు. గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే కార్యాచరణ ప్రారంభించేందుకు వీలుగా సిఆర్‌డిఏ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలను రైతులతో సమావేశాలు నిర్వహించి ముందుగా వారిని సిద్ధం చేయాలని సూచించింది. ఈసారి పూలింగులో కొత్త జాతీయ రహదారి వరకూ చేపట్టనున్నారు.



# ఆ వరుసలో టీడీపీ, బీఆర్ఎస్ ముందుంటాయి

మొదటి పేజీ తరువాయి

తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో 1982 మార్చి 29న టీడీపీని స్థాపించారు.ఎన్టీఆర్. 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టిస్తూ సక్సెస్ అయ్యారు. ఇప్పుడు 43 ఏళ్లు పూర్తి చేసుకున్న టీడీపీ.. ప్రస్తుతం ఏపీలో అధికారపార్టీగా ముందుకు సాగుతోంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యంగా 2001లో పురుడుపోసుకున్న బీఆర్ఎస్ ఇప్పుడు పాతికేళ్ల ప్రస్థానంలో అడుగు పెట్టింది. రెండు సార్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ది కొత్త రాష్ట్రంలో సరికొత్త రికార్డే. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీగా ఉన్నా.. మళ్లీ అధికారం తమదేనన్న ధీమాతో ఉంది బీఆర్ఎస్. నీళ్లు, నిధులు, నియామకాలకోసం తెలంగాణ పోరాటం సాగితే.. ఆ ఉద్యమంలో కేసీఆర్ తనకంటూ ప్రత్యేక పేజీల్ని కేటాయించుకోగలిగారు. బీఆర్ఎస్‌కు ముందు కూడా ఎన్నో పార్టీలు పుట్టాయి. ఉద్యమించాయి. కానీ.. కేసీఆర్ అనుసరించిన పంథా, రాజకీయ వ్యూహాలు, ఎత్తుగడలు, అన్నీ తెలంగాణ చరిత్రలో నిలిచిపోతాయి. విద్యుత్ సంస్కరణల పేరుతో నాడు టీడీపీ తీసుకొచ్చిన సంస్కరణలు తెలంగాణ పోరాటానికి బీజం వేశాయి.

ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను బలోపేతం చేసిన సభలు

ఈ నేపథ్యంలోనే 1997 మార్చిలో భువనగిరి సభ, 1997 ఆగస్టులో సూర్యాపేట మహాసభ, 1997 డిసెంబరులో వరంగల్ సభ తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను బలోపేతం చేశాయి. అదే సమయంలో టీడీపీలోనే ఉన్న కేసీఆర్.. పార్టీ నుంచి బయటకొచ్చి తెలంగాణ ఉద్యమ నాయకుడిగా అవతరించారు. దీంతో తెలంగాణలో అప్పటివరకు ఉన్న ఓ పొలిటికల్ వ్యాక్యూమ్‌ను కేసీఆర్ ఫిల్ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్, ప్రొఫెసర్ కోదండరాం, పలువురు మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు ఇలా అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీరోల్ పోషిస్తూ సక్సెస్ అయ్యారు. గ్రామ, మండల, జిల్లాల స్థాయిలో బీఆర్ఎస్ జెండా ఎగిరిందండే.. దానికి కేసీఆర్ అనుసరించిన వ్యూహాలే కారణం. కాంగ్రెస్‌తో ఓసారి, టీడీపీతో మరోసారి పొత్తులు పెట్టుకున్నా.. బీఆర్ఎస్ ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ సమాజం మద్దతు పలికింది. 2009 కేసీఆర్ నిరాహార దీక్షతో ఉద్యమ స్వరూపం మారిపోయింది.




చివరికి ఇలా..

విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు, సకల జనులను .. కలిసొచ్చే రాజకీయ పార్టీలను లీడ్ చేస్తూ ఉద్యమానికి ఊపిరులూది ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలు సాకారం చేయడంలో బీఆర్ఎస్ కీలక పాత్రే పోషించింది. అధికారంలో ఉన్నప్పుడు వినూత్న సంస్కరణలు, కొత్త స్కీమ్‌లతో పదేళ్ల సీఎంగా కేసీఆర్ వేసిన అడుగులు ఆ పార్టీ తెలంగాణలో బలోపేతం కావడానికి కారణమయ్యాయి. 2023 ఎన్నికల్లో ప్రతిపక్షానికి పరిమితమైంది. కారు సింబల్ పై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. కేసీఆర్ ఫాం హౌస్‌కే పరిమితమయ్యారన్న విమర్శలు పెరిగాయి. ఇది బీఆర్ఎస్ నేతల డైలమాకు ప్రధాన కారణం. అయినా.. అధికార పక్షాన్ని నిలదీయడంలో, ప్రజల పక్షాన పోరాడటంలో బీఆర్ఎస్ తనకంటూ ప్రత్యేక పంథానే అవలంబిస్తోంది. పాతికేళ్ల ఈ గులాబీ మరోసారి గుబాళిస్తుందని ఆ పార్టీ శ్రేణులు మాత్రం చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. ముందు ముందు కేసీఆర్ వ్యూహాలు మరింత పదునుతేలుతాయంటున్నారు. చూడాలి విపక్ష నేతగా కేసీఆర్ ఎలాంటి పాత్ర పోషిస్తూ బీఆర్ఎస్‌ను ముందుకు తీసుకెళ్తారో..

# దక్షిణాదిలో కూడా బీజేపీ జెండా ఎగరేస్తాం!

హైదరాబాద్: దక్షిణాది ప్రజలకు మేలు చేస్తాం అని, ప్రజల హృదయాలలో చోటు సంపాదించి ఇక్కడ కూడా జెండా ఎగరేస్తాం అని కేంద్రమంత్రి కమ్ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులలో అధికారంలోకి వస్తామన్నారు. దక్షిణ భారతదేశానికి ప్రధాని మోడీ నేతృత్వంలో ఎలాంటి అన్యాయం జరగదన్నారు. ప్రధాని మోడీ పేద కుటుంబం నుంచి వచ్చారని.. పేద ప్రజల గుండె చప్పుడు ఆయనకు తెలుస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మన్ కీ బాత్ పూర్తయిన అనంతరం మేధావుల సదస్సు ప్రారభమైంది. ఈ సదస్సులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. మేధావుల సదస్సులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ 'రాజ్యాగ రూపశిల్పిగా ఉన్నా సంతోషం లేదని డా.బీఆర్ అంబేద్కర్ అన్నారు. దేశం కులం, మతం పేరిట విడిపోవాలని అంబేద్కర్ కోరుకోలేదు. ప్రజలందరూ కలిసి మెలసి ఉండాలని ప్రయత్నించారు. 2014లో నరేంద్ర మోడీ ప్రధాని అయినపుడు పార్లమెంటు గడపకు శిరసు వంచి నమస్కరించారు, అంబేద్కర్‌ను స్మరించుకున్నారు. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే బీజేపీ ప్రభుత్వం పాలన చేస్తోంది. ముంబైలో అతిపెద్ద విగ్రహం బీజేపీ నిర్మించబోతోంది. పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటం పెట్టారు మోడీ. బ్రతికున్న వాళ్ళందరికీ భారతరత్న ఇచ్చింది కాంగ్రెస్. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చిన ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం మాత్రమే' అని అన్నారు. 'భారతదేశం అనగానే మోడీ కంట్రీ అని అన్ని దేశాలూ అంటున్నాయి. ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులలో అధికారంలోకి వస్తాం. దక్షిణ భారతదేశానికి మోడీ నేతృత్వంలో ఎలాంటి అన్యాయం జరగదు. దక్షిణాది ప్రజలకు మేలు చేస్తాం.. ప్రజల హృదయాలలో చోటు సంపాదించి ఇక్కడ కూడా జెండా ఎగరేస్తాం. అంబేద్కర్ స్మారక కేంద్రం ఏర్పాటు చేసింది బీజేపీ. 12 కోట్ల టాయిలెట్లు పేద ప్రజల కోసం నిర్మాణం చేశారు మోడీ. ఆయుష్మాన్ భారత్ పేరిట ఒక రక్షణ కల్పించారు మోడీ. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడే రిలయన్స్, అదానీ, టాటా వచ్చారు. ఆ ముగ్గురి చేతిలో దేశ సంపద ఉందంటాడు రాహుల్ గాంధీ. 75 సంవత్సరాలు దాటిన పెద్దలకు ఉచితంగా ఆయుష్మాన్ భారత్ ఇచ్చారు మోడీ. పేద ప్రజల గుండె చప్పుడు నరేంద్ర మోడీకి తెలుస్తుంది. మోడీ పేద కుటుంబం నుంచీ వచ్చారు.. ఆయన తాతా, నానమ్మ రాజకీయ నాయకులు కాదు. మోడీ గుజరాత్ సీఎం అయ్యాక అభివృద్ధి గురించి మిగతా సీఎంలు తెలుసుకున్నారు. మొదటిసారి మోడీ ప్రధాని అయ్యాక రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన అభివృద్ధి పోటీ వచ్చింది. కాంగ్రెస్, కమ్యూనిస్టులు బీజేపీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. భారతదేశాన్ని విశ్వగురుగా తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు మోడీ' అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## బీఆర్ఎస్ ఏకైక ఎజెండా తెలంగాణే.. 25 ఏళ్ల ప్రస్థానంలో ఇదే మా నిబద్ధత: కేటీఆర్

హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఏకైక ఎజెండా తెలంగాణ రాష్ట్రమేనని, పార్టీ 25 ఏళ్ల ప్రస్థానంలో ఇదే నిబద్ధతతో పనిచేసిందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు (కేటీఆర్) స్పష్టం చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ జరగనున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సభకు బయలుదేరే ముందు కేటీఆర్ హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "25 ఏళ్ల క్రితం పార్టీ ప్రస్థానం మొదలైనప్పుడు తెలంగాణ సాధనే ఏకైక ఎజెండాగా పెట్టుకున్నాం. నేటికీ మా ఎజెండా తెలంగాణే. రాష్ట్రం ఏర్పడిన తర్వాత, తెలంగాణ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ నిరంతరం కృషి చేసింది" అని తెలిపారు. అంతకుముందు కేటీఆర్, ఇతర పార్టీ నాయకులు గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి, పార్టీ ప్రస్థానానికి స్ఫూర్తి ప్రదాతలని కేటీఆర్ కొనియాడారు. వారి స్ఫూర్తితో పాటు కేసీఆర్ నాయకత్వంలో పార్టీ 25 ఏళ్ల ప్రస్థానంలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ట్యాంక్ బండ్‌పై కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పించిన కేటీఆర్, ఇదే ప్రాంతంలోని జలదృశ్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పురుడు పోసుకుందని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని పునరుద్ధరించేందుకు కేసీఆర్ 2001లో టీఆర్ఎస్‌ను స్థాపించగా, 2022లో పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చిన సంగతి తెలిసిందే. కేవలం ఒక వ్యక్తితో ప్రారంభమైన పార్టీ ప్రస్థానం, లక్షలాది మంది ప్రజల మద్దతుతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుందని కేటీఆర్ అన్నారు. అమరవీరుల ఆశీస్సులు, పెద్దల దీవెనలతో బీఆర్ఎస్ మరో 25 ఏళ్లు తెలంగాణ సమాజానికి సేవ చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమ పార్టీగా పుట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని, అధికార పార్టీగా ఉజ్వల తెలంగాణను ఆవిష్కరించామని, ఇప్పుడు ప్రతిపక్షంగా ప్రజల పక్షాన పోరాడుతున్నామని కేటీఆర్ తన 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. తెలంగాణ సమాజం అప్పగించిన ప్రతి బాధ్యతను పవిత్ర కర్తవ్యంగా భావించి, నిబద్ధతతో నెరవేర్చామని తెలిపారు. ఇన్నేళ్లుగా కేసీఆర్ నాయకత్వంలో పార్టీతో పాటు నడిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ, పార్టీ జెండాను ఎప్పుడూ ఎత్తులో ఉంచుతామని ప్రతిన పూనారు.

# భారతీయుడి రక్తం మరిగిపోతుంది..

మొదటి పేజీ తరువాయి

వారు ఊహించని శిక్ష పడుతుందని హెచ్చరించారు. అలాగే, కశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూడలేకనే ఉగ్రవాద సూత్రదారులు దాడులు చేశారని మోదీ ఆరోపించారు. ప్రధాని మోదీ మన్ కీ బాత్‌లో మాట్లాడుతూ..'కశ్మీర్‌ను నాశనం చేసేందుకే ఉగ్రవాదుల దాడి జరిగింది. కశ్మీర్‌లో అభివృద్ధి వేగం పెరిగింది, టూరిస్టులు సంఖ్య పెరిగి ఆదాయం వృద్ధి చెందింది. దీన్ని ఓర్వలేక దాడులు చేస్తున్నారు. ఈ దాడి ఘటన తర్వాత ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుంది. ప్రపంచం భారతదేశం పక్షాన నిలుస్తోంది. ప్రపంచం మొత్తం 140 కోట్ల భారతీయులతో కలిసి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మా పోరాటానికి మద్దతుగా ఉంది. బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్నాను. ఈ దాడి సూత్రధారులకు కఠినమైన, వారు ఊహించని శిక్ష పడుతుంది. భారత్‌లోని ప్రజల ఆగ్రహం ప్రపంచం మొత్తంలో ప్రతిఫలిస్తోంది. ప్రపంచ నాయకులు ఫోన్ చేసి, లేఖలు రాసి, సందేశాలు పంపి తమ సంతాపం వ్యక్తం చేశారు. ఉగ్రదాడిని గట్టిగా ఖండించారు. మనం సంకల్పాన్ని బలపర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మన సంకల్పాన్ని బలోపేతం చేయాలి. దేశం ఇప్పుడు ఏకతాటిపై మాట్లాడుతోంది. ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ఏకతా శక్తి అవసరం. ఉగ్రవాదానికి ప్రోత్సాహం ఇస్తున్న శక్తులు కశ్మీర్‌ను మళ్లీ నాశనం చేయాలనుకుంటున్నాయి. దేశం ఐకమత్యమే మన విజయానికి ఆధారం. పహల్గాంలో జరిగిన దాడి ఉగ్రవాదుల మూర?త్వాన్ని, నిస్సహాయతను చూపిస్తుంది. 22 ఏప్రిల్ పహల్గాం ఉగ్రదాడి ప్రతీ భారతీయుడి మనసును కలచివేసింది. ప్రతీ రాష్ట్రం, ప్రతీ భాషకు చెందిన వారు బాధిత కుటుంబాల కష్టాన్ని తలచుకుంటున్నారు. ప్రతీ భారతీయుడి గుండె ఉగ్ర దాడి దృశ్యాలను చూసి రగులుతోంది అంటూ చెప్పుకొచ్చారు.

# సింధూ ఒప్పందం నిలిపివేత సాధ్యమే..

మొదటి పేజీ తరువాయి



ఈ ఘటనను భారత ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని భావించిన ప్రభుత్వం.. ఆ దేశానికి బుద్ధిచెప్పేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో సింధూ ఒప్పందాన్ని భారత్ సస్పెండ్ చేసింది. దీంతో పాకిస్థాన్ కు బిగ్ షాక్ తగిలినట్లయింది. ఎందుకంటే.. ఆ దేశంలో 80శాతం వ్యవసాయం సింధూ పరివాహక నీటి వనరులపైనే ఆధారపడి ఉంటుంది. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు భారత్ ప్రకటించగానే అమెరికా గగ్గోలు పెడుతోంది. ఏకపక్షంగా అలా చేసే అధికారం భారతదేశానికి లేదంటూ పేర్కొంటుంది. పాకిస్థాన్ కు చెందిన కొందరు నేతలు సింధూ నది పాకిస్థాన్ దేశానిది.. అందులో నీళ్లు పారకపోతే రక్తం ప్రవహిస్తుందంటూ భారత్ కు హెచ్చరికలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాక్ చెబుతున్నట్లు సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా సస్పెండ్ చేసేందుకు వీలు లేదా..?

ఆర్టికల్ 62 ఏం చెబుతోందనే వివరాలను పరిశీలిస్తే.. సింధూ జలాల ఒప్పందంలో సస్పెన్షన్ కు సంబంధించి స్పష్టమైన నిబంధనలు ఏమీ లేవు. పైగా అందులోని ఆర్టికల్ 12 ప్రకారం.. ఒప్పందానికి సవరణలు, ఇరుదేశాల ఆమోదంతో పూర్తిగా రద్దు మాత్రమే సాధ్యం అని పేర్కొంది. అలాంటప్పుడు భారత్ నిర్ణయం చెల్లుబాటు అవుతుందా అంటే.. అవుతుందనే వాదన కూడా ఉంది. 1969 వియన్నా కన్వెన్షన్, ఇతర అంతర్జాతీయ న్యాయ ఒప్పందాల ప్రకారం అలా చేసేందుకు వీలుందని తెలుస్తోంది. పరిస్థితుల్లో మౌలిక మార్పులు చోటు చేసుకున్న సందర్భాల్లో వియన్నా కన్వెన్షన్ లోని ఆర్టికల్ 62 ప్రకారం ఒప్పందాన్ని పూర్తిగా తిరస్కరించడం కూడా సాధ్యమేనని మాజీ సింధూ జల కమిషనర్ పీకే సక్సేనా చెప్పినట్లు పలు మీడియా సంస్థలు పేర్కొన్నాయి. కనుక ఈ విషయంలో పాక్ చేసేదేమీ ఉండబోదని, చివరికి అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) తలుపుతట్టినా లాభం ఉండదని చెప్పారు. సింధూ బేసిన్‌కు సంబంధించి భారత్, పాక్ నడుమ పలు అంతర్జాతీయ వేదికలపై న్యాయపోరాటం సాగుతోంది. జీలం ఉపనది కిషన్‌గంగపై నిర్మిస్తున్న జల విద్యుత్కేంద్రం వంటివి వీటిలో ఉన్నాయి. ఆ వివాదాలన్నింటి నుంచీ ఇప్పుడు భారత్ ఏకపక్షంగా వైదొలగవచ్చు కూడా. అంతేకాదు.. వేసవి దృష్ట్యా సింధూ బేసిన్ లోని నదీ ప్రవాహాలను భారత్ ఇప్పుడు ఏమాత్రం నియంత్రించినా తాగు, సాగునీరుతో పాటు జల విద్యుత్ తదితరాల కోసం పాకిస్తాన్ అల్లాడిపోవటం ఖాయమని చెప్పొచ్చు.

## : తెలంగాణ భూభారతి చట్టంపై అవగాహన సదస్సు హాజరుకానున్న మక్తల్ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిది ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అస్తవ్యస్తమైన దరణి రద్దు చేసి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి చట్టం-2025 పై నేడు నాగల కడుమూరు లోని రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వీరి వెంట టీపీసిసి కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మెన్ కేశం నాగరాజు గౌడ్ హాజరవుతారని తెలిపారు. ఈ సదస్సుకు మండలంలోని జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మైనారిటీ,మహిళా, కిసాన్ సెల్,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, అధ్యక్షులు, కార్యకర్తలు, రైతులు,రైతు సంఘాల నాయకులు, హాజరుకావాలని కోరారు.

## మాదిరాజు రవిరాజు గారి జ్ఞాపకార్థం అనాథలకు సేవా కార్యక్రమం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : తిరుపతి వాస్తవ్యులు, కీర్తిశేషులు శ్రీ మాదిరాజు రవిరాజు గారి పవిత్ర జ్ఞాపకార్థం సందర్భంగా, వారి కుమారుడు శ్రీ మాదిరాజు లీలాప్రసాద్ గారు, కుటుంబ సభ్యులతో కలిసి, ఓ అభినందనీయమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ మరియు హెూప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, ఈ రోజు పొదిలి పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న నిరుపేదలు మరియు యాచకులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా ఎంతోమందికి ఉచిత భోజనం అందించి, మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు. నిస్వార్థంగా సేవ చేస్తూ మానవీయ విలువలను నిలబెట్టిన ఈ కుటుంబం ప్రశంసనీయమైనది.మానవ సేవే మాధవ సేవ అన్న సంకల్పంతో, ప్రతి ఒక్కరికీ సహాయం చేయాలని వారు ప్రతి ఒక్కరిని ప్రేరేపించారు.ఈ సందర్భంగా శ్రీ మాదిరాజు లీలాప్రసాద్ గారు మాట్లాడుతూ,"మా తండ్రి గారి ఆశయాల మేరకు, అవసరమైనవారికి సహాయం చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాం. సమాజానికి ఏదో విధంగా ఉపయోగపడాలని ఈ చిన్న ప్రయత్నం" అని చెప్పారు.

## "సహృదయతకు నిదర్శనం - హెూప్ ఫౌండేషన్ తో కలిసి అమ్మ దీవెన ఫౌండేషన్ భోజనం పంపిణీ కార్యక్రమం"



పొదిలి ( జనం రిపోర్టర్ ) : సహాయం చేయడమంటే కేవలం అవసరమైన వారికి ఆహారం ఇవ్వడమే కాదు, వారి మనసుకు ఆశ చూపడం కూడా. ఈ గొప్ప భావనతో 'అమ్మ దీవెన ఫౌండేషన్' ఆధ్వర్యంలో, 'హెూప్ ఫౌండేషన్' మద్దతుతో భోజనం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది.నిన్న ప్రారంభమైన ఈ పుణ్యకార్యం, నేడు రెండవ రోజు కూడా అదే ఉత్సాహంతో కొనసాగింది. పొదిలి పరిసర ప్రాంతాలలో తిరుగుతూ ఉన్న అవసరమున్న వారందరికీ మంచి, ??ష్టికమైన భోజనాన్ని అందజేయడం జరిగింది. ఆకలి నినాదాలను నింపి, వారి ముఖాలపై చిరునవ్వులు తీసుకురావడంలో భాగస్వాములమయ్యాము.ఈ సేవా కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ యొక్క పాత్ర ??రూపమైనది. వారు చూపిన సహృదయత, సమర్థత, మరియు నిరంతర మద్దతు నిజంగా అభినందనీయమైనది. హెూప్ ఫౌండేషన్ కేవలం భోజనం మాత్రమే అందించలేదుబీ అనేక నిరాశావాదుల హృదయాలలో కొత్త ఆశ నింపింది.ఈ కార్యక్రమం ద్వారా మేము ఒక గొప్ప నిజాన్ని మళ్లీ గుర్తు చేసుకున్నాము ు సహాయం చేయడం అనేది మన సామర్థ్యాన్ని మాత్రమే కాదు, మన హృదయాన్ని కూడా చూపించే పనిగా ఉండాలి.'హెూప్ ఫౌండేషన్' వంటి సేవా సంస్థలు మన సమాజానికి ఒక వెలుగుతూనీడలా నిలుస్తున్నాయి. వారిని మనసారా అభినందిస్తూ, వారి సహకారంతో ఇంకా ఎంతోమందిని చేరుకోవాలని ఆశిస్తున్నాం.

## పుస్తకాల చేరవేత.



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను జిల్లా కేంద్రం నుండి మండలాలకు చేర్చే కార్యక్రమం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి సి. వి. రేణుక నేడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభించే నాటికి పాఠ్యపుస్తకాలు విద్యార్థులందరికీ అందుబాటులో ఉండే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందని అందులో భాగంగా నేడు జిల్లా కేంద్రం నుండి మండలాలకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠ్యపుస్తకాల మేనేజర్ వజ్రబాబు, గుంటూరు మండల విద్యాశాఖాధికారి అబ్దుల్ ఖుద్దూస్ గారు, ఉర్దూ డి.ఐ, ఎం.డి. ఖాసిం మరియు జిల్లా పాఠ్యపుస్తకాల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ యోధుడు దాసరి నాగభూషణరావు గారి 17వ వర్ధంతి సందర్భంగా




పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : పెదకాకాని సిపిఐ ఆధ్వర్యంలో దాసరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ దాసరి కళాశాలలో చదువుకునే రోజుల్లోనే ఏఐఎస్ఎఫ్ లో పనిచేస్తూ మార్క్సిస్టు సిద్ధాంతాలకు ప్రభావితుడై విప్లవ రాజకీయాలకు తన జీవితం అంకితం చేశారన్నారు అంచలంచెలుగా ఎదిగి రాజ్యసభ సభ్యుడు గాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై పార్టీకి రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలందించిన మహాగనుడని కొనియాడారు 1997లో తన రెండెకరాల భూమిని రాష్ట్ర సిపిఐ సమితికి ఒక ఎకరం భూమిని చంద్ర రాజేశ్వర రావు ఫౌండేషన్కు ఒక ఎకరం భూమిని చెందే విధంగా వీలునామా వ్రాసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీను రామిశెట్టి శ్రీనివాసరావు ఆదినారాయణ కోటేశ్వరరావు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు

## మేడే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని సిఐటియు పిలుపు.



రాజవొమ్మంగి, ఏప్రిల్ 27 జనం రిపోర్టర్:కార్మిక దినోత్సవం అయిన మే డే ను కార్మికులందరూ పండుగల జరుపుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు ఆదివారం పిలుపునిచ్చారు. రాజువమ్మంగిలో ఆదివారం సిఐటియు నాయకురాలు కె వెంకటలక్ష్మి అధ్యక్షతన సిఐటియు,ప్రజా సంఘాల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా నేత రామరాజు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచకుండా పని భారం పెంచి యాప్‌లు తెచ్చి అనేక రకాలుగా అంగన్‌వాడీలను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారని తెలిపారు. ఆశా వర్కర్లకు కనీస వేతనాల అమలవడం లేదని ఇచ్చిన అరకొర వేతనాలు సకాలంలో చెల్లించడం లేదని పని భారం పెరిగిపోతుంది తప్ప వారి సమస్యలు పరిష్కారం కావాలని లేదన్నారు.మిడ్డే మీల్స్ వర్కర్ల పరిస్థితి మరీ అధ్వానంగా ఉందన్నారు. చాలీచాలని జీతాలతో సతమతమవుతున్న వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు.భవన నిర్మాణం రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రులు, ఎలక్ట్రికల్ వర్కర్లు, కార్పెంటర్ వర్కర్లు, పెయింటర్లు,రాడ్ బెండింగ్,కాంక్రీట్ పని ఆ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ పథకాలు అందడం లేదని,వారికి రావాల్సిన సంక్షేమ బోర్డు నిధులు దారి మళ్ళి పోతున్నాయని, వారికి రావలసిన పెండింగ్ క్లైమ్ నేటికీ అందలేదని తక్షణం వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరల భారం,కార్మికులు ఇబ్బందులు పడుతున్న కూటమి ప్రభుత్వం స్పందచడం లేదని విమర్శంచారు.హక్కులు సాధన కొరకు పోరాటాలే మార్గమని మేడేలో అన్ని రంగాల కార్మికులను కలుపుకుని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.8 గంటల పనిదినం, కార్మికుల హక్కులపై సైదాంతిక దాడి జరుగుతుందన్నారు. ఇప్పటికే అనేక చోట్ల 10 గంటలు పని చేయించుకుని శ్రమ దోపిడీ చేస్తున్నారని, దీనిని ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. వాళ్ల డిమాండ్ల పరిష్కారానికి మే 20న దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు ఐక్యంగా సిద్ధమవుతున్నారని తెలిపారు.ఈసమావేశంలో అంగన్‌వాడీ,ఆశా యూనియన్,తాపీమేస్త్రీ, ఎలక్ట్రికల్,కార్పెంటర్, వ్యవసాయ కూలీ, తదితర సంఘాల నాయకులు సిహెచ్ కుమారి,ఎస్ వీరబాబు,వి భద్రం,ఏ యోహన్,పి ప్రసాద్,ఏ అమ్మిరాజు,పి సూర్యకుమారి, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

## 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వారంతా ప్రభుత్వ పాఠశాలలో 2004 - 05 పదవ తరగతి చదువుకున్నారు. వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-05 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు బాలుర పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా గడిచిన గతాన్ని, చిన్ననాటి మధుర జ్ఞాపకాల్ని నెమరేసుకుంటూ ఆనందంగా గడిపారు. విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఆత్మీయంగా సన్మానించుకున్నారు..స్నేహపూర్వకమైన సంబంధాలను పంచుకుంటు, పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ,ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ సార్ , సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి తెలుగు



రాఘవేంద్ర, ఆత్మకూర్ రాజు, మల్లేష్, నాగార్జున, రాజయ్య రాఘవేంద్ర సాగర్, సీంగంపేట మహేష్, ఆర్ మహేష్, రామకృష్ణ , భాస్కర్ లు పాల్గోన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు కలుసుకొని తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు సన్మానించడంతోపాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. 2004హ05 తమ పూర్వపు విద్యార్థులను కలుసుకునే విధంగా కృషి చేసిన వారి మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అధికార పార్టీ నాయకులకే అందలం

### దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఏ రవీందర్



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వనపర్తి జిల్లా అమరచింత లో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో అధికార పార్టీ నాయకుల పెత్తనం కొనసాగుతున్నట్లు వనపర్తి జిల్లా దళిత హక్కుల పోరాట సమితి కార్యదర్శి ఏ. రవీందర్ ఆరోపించారు. అధికార పార్టీ నాయకులే లబ్ధిదారులను ఎంపిక చేయడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆయన అన్నారు. అర్హులకు కాకుండా అనర్హులను ఎంపిక చేసి ఆ జాబితాను కొట్టేచప్పుడు కాకుండా ఎమ్మెల్యేకు అందించినట్లు తమ దగ్గర సమాచారం ఉందన్నారు. నామ్ కే వాస్తి అధికారుల సర్వే కొనసాగుతుందని ఆయన అన్నారు. ఇంతకుముందు గుర్తించిన అనర్హుల జాబితాతో ఐదో వార్డులో అధికారులను తమ అడ్డుకున్నామని గుర్తు చేశారు. అయితే గుట్టుచప్పుడు కాకుండా అధికార పార్టీ నాయకులు లోలోపల తమ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఇల్లు కట్టపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అధికారులు పారదర్శక పాటిస్తున్నామని చెబుతున్న వారికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు సహకరిస్తున్నారా అనేది అనుమానమే అని ఆయన అన్నారు. మరిచింత మునిసిపాలిటీలో ఎంతమంది లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు తెలపాల్సిన అవసరం అధికారుల పైన ఉందని ఆయన అన్నారు. అర్హులకే ఇండ్లు కేటాయించాలని, లేని పక్షంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ తహసిల్దార్ ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## 200 లీటర్ల బెల్లం ఊట దంసం



నిజాంపట్నం, ( జనం రిపోర్టర్ ) : నవోదయం 2.0 లో బాగంగా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్,బాపట్ల వారి ఉత్తర్వుల ప్రకారం నిజాంపట్నం మండలం లో నిర్వహించిన రైడ్స్ లో భాగంగా నగరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ అయిన ఎ.విజయ లక్ష్మి గారి ఆధ్వర్యంలో , నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిబ్బందితో కలిసి దిండి పంచాయతి పరిధిలో దాడులు నిర్వహించగా జంపనివారిపాలెం గ్రామంలో గల మడ అడవుల ప్రాంతములో 200 లీటర్ల బెల్లం ఊట ద్వంసం చేయడం జరిగింది.ఈ దాడులలో కానిస్టేబుల్, , .శ్రీనివాసరెడ్డి ,.శ్రీనివాస రెడ్డి మరియు %వా%.పెద్దయ్య మరియు స్టేషన్ డ్రైవర్ పాల్గొన్నారు.

## గోదావరిఖని 5ఇంక్లైన్ అంబేద్కర్ పార్కో కనీస సౌకర్యాలు కల్పించాలి....

### పార్క్ లో వాకింగ్ ట్రాక్ నిర్మిచాలి
### ఓపెన్ జిమ్ సౌకర్యం కల్పించి, భద్రత ఏర్పాటు చేయాలి...
### సింగరేణి యాజన్యాన్ని కోరిన పార్క్ వాకింగ్ అసోసియేషన్ నిర్వహకులు రేణికుంట్ల నరేంద్ర....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 27. గోదావరిఖనిలోని 5ఇంక్లైన్ లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పార్క్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని, ఆదివారం ఉదయం వాకింగ్ అసోసియేషన్ టీం సింగరేణి యాజమాన్యాన్ని కోరడం జరిగిందన్నారు.అనంతరం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఉపాధ్యక్షులు రేణికుంట్ల నరేంద్ర మాట్లాడుతూ, గతంలో ఈ పార్క్ పూర్తిగా అసంఘిక కర్యాకాలపాలకు అడ్డాగా ఉండేదాని పూర్తిగా శిధిలావస్థకు చేరుకొని ఉంటే నాడు మా వంతుగా యువజన సంఘంగా పెద్ద ఎత్తున పోరాడి అప్పటి సింగరేణి జిఎంల దృష్టికి, సింగరేణి సిఎండి దృష్టికి తీసుకెళ్లి సుమారు 70 లక్షలకు పైగా నిధులు కేటాయించడం జరిగిందని, దానిలో భాగంగా నేడు ప్రజలకు అందుబాటులోకి రావడం జరిగుందన్నారు.అయితే రోజు ఉదయం సాయింకాలం ఈ పార్క్ వృద్దులు, మహిళలు, యువకులు, పెద్దమనుషులు పెద్ద సంఖ్యలో వాకింగ్ కొరకు, వ్యాయామం కొరకు పార్క్ వస్తుంటారు కావున మేము సింగరేణి యాజమాన్యాన్ని ఈ పార్క్ లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, అలాగే ఓపెన్ జిమ్ సౌకర్యం కల్పించాలని, పార్క్ భద్రత ఏర్పాటు చేయాలని అదే విధంగా పోలీస్ పెట్రోలింగ్ కుడా చేయాలని వారు కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో వాకింగ్ అసోసియేషన్ నిర్వాహకులు రేణికుంట్ల నరంద్ర, దాసరి రాజు, పనుగంటి రవి, మహేష్, శ్రీనివాస్, మల్లేష్, సుధాకర్, కొమరయ్య, తో పాటు మహిళలు, వృద్దులు మరియు రిటైర్డ్ కార్మికులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడిలో మృతులకు శాంతి కలగాలి



రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : పహల్గాం ఉగ్రదాడిని ఖండించిన బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి మైనారిటీ సెల్ అధ్యక్షురాలు నాసి రున్నిసా :పహల్గామాలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఈఖండించి ఈ దాడిలో అమరులైన వారికి శాంతి చేకూరాలని ప్రార్థలు చేస్తూ... మృతి చెందిన వారికీ నివాళులర్పిస్తూ, శాంతికి విఘాతం కలిగించే విధంగా జరిగిన ఉగ్రవాద చర్యలకు నిరసన వ్యక్తం చేసారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పహల్గామాలో జరిగిన ఈ అమానవీయ దాడి ప్రతి భారతీయ హృదయాన్ని తడిమింద న్నారు అమరుల త్యాగాలు వృథా కావుఅన్నారు ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టేందుకు దేశప్రజలంతా ఐక్యంగా ఉండాలిఅని . మన వారిపై జరిగిన ఈ దాడి మన సహనాన్ని పరీక్షించడమే. మన పోరాట స్ఫూర్తి దీనికి సమాధానం ఇస్తుంది అన్నారు.దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన వారిని స్మరించుకున్నారు. ఇలాంటి దాడులు మళ్లీ జరగకుండా ఉండేందుకు ప్రతి పౌరుడూ సంయమనం పాటిస్తూ దేశభక్తిని చూపాలి అని తెలియజేసారు ఉగ్రవాదాన్ని తిప్పికొడదాం, ఉగ్రవాదం నశించాలి, జై భారత్,అనే నినాదాలు వెలిబుచ్చుతూ ప్రగాఢ భావోద్వేగంతో పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నిమిషం మౌనం పాటించారు సంతాపం తెలిపున వారిలో బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు చదలవాడ శ్రీనివాసరావు పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావు మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చిమటా బాలాజీ మాజీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు చిత్రాల. ఒ బేదు వైసీపీ నాయకులు నీలా నాంచారయ్య వైసీపీ నాయకులు పాల్గొన్నారు

# మేడే లోపు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచండి.....

## ఏప్రిల్ 30 సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద న నిరసన దీక్ష, మహా ధర్నా ను జయప్రదం చేయాలి....

రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 27.సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని ప్రధాన డిమాండ్ తో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జె.ఎ.సి రామగుండం రీజియన్ సమావేశాన్ని గోదావరిఖని సిఐటియు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. జేఏసీ నాయకులు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు,ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కే.విశ్వనాథ్ టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, టిసికెఎస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, ఏఐఎఫ్టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి రత్నకుమార్, టిఎన్టియుసి అధ్యక్షులు సంగేమ్ రాజు నాయకులుపాల్గొని మాట్లాడారు. సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద భారీ నిరసన దీక్ష మహా ధర్నాను నిర్వహించాలని, చేసిన నాయకత్వం ఉమ్మడిగా కలిసి నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, అనేకసార్లు సింగరేణి యాజమాన్యానికి, ప్రభుత్వానికి, కోల్ బెల్ట్ ఏరియా శాసనసభ్యులకు, ప్రజాప్రతినిధులకు, కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని






కోరుతూ, ఎన్నిసార్లు విన్నవించు కున్నప్పటికీ జీతాలు పెంచకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. ప్రపంచ కార్మికుల పండగ అయిన మేడే సందర్భంగా సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి, సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. వేతనాల పెంపుదల కోసం టీజెఎస్ నాయకులు, ఎం.ఎల్. సి.కోదండరాం కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ల సహకారంతో వారి సమక్షంలో హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సిఎండి ఎన్ బలరాం నాయక్ ని జె.ఎ.సి ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందజేసి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు, ఇతర సమస్యలపై చర్చించి నెల రోజులు కావస్తున్నా సరైన సమాధానం కార్మిక వర్గానికి నాయకులకు చెప్పలేదని వారన్నారు. ఈ సందర్భంగా కోదండరాం, జనక్ ప్రసాదు లు సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులకు గత అనేక సంవత్సరాలుగా అన్యాయం జరుగుతుందని అన్యాయాన్ని సరిచేయాలని వారి వేతనాలను పెంచేందుకు , వైద్య సదుపాయం సెలవులు , క్యాంటిన్, తదితర చట్టబద్ధ సౌకర్యాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిఎండి ని కోరారనీ వారు అన్నారు.దీనిపై మాట్లాడుతూ సింగరేణిలో కాంటాక్ట్ కార్మికుల శ్రమ ఉన్నదని వారి జీతాలను పెంచడానికి సింగరేణి యాజమాన్యం కూడా సిద్ధంగా ఉన్నామని అని చెప్పినప్పటికీ, నేటికీ జీతాల పై స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వల్ల ఈ ధర్నా చేస్తున్నామని జేఏసీ నాయకులు ప్రకటించారు. గతంలో అనేకసార్లు జి. ఒ ప్రకారం వేతనాన్ని చెల్లిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం నూతన జి.ఒ ఇచ్చిన వెంటనే దానిని అమలు చేస్తామని చెప్పి రోజులు, నెలలు గడుస్తున్నప్పటికీ వేతనాలు మాత్రం పెంచే ప్రయత్నం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇఎస్ఐ అమలుకు డబ్బులు చెల్లించామని త్వరలోనే ఇఎస్ఐ సౌకర్యాన్ని కాంట్రాక్ట్ కార్మికులకు ప్రారంభిస్తామని , క్యాంటిన్ సౌకర్యం పండగ సెలవులు తదితర చట్టపరమైన సౌకర్యాలను అమలుకు చర్యలు తీసుకుంటానని ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్టిపిసి , ఐటిసి లతో సహా అనేక ప్రభుత్వ, ప్రైవేటు రంగ పరిశ్రమలలో జి.ఒ లకు అదనంగా 3 వేల నుండి 5 వేలవరకు వేతనాలను చెల్లిస్తున్నారని , కోల్ ఇండియాలో కూడా జి.ఒ కు అదనంగా రోజుకు 724 /- లు చెల్లిస్తున్నారని కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదల విషయంలో సింగరేణి సానుకూలంగా ఉన్నందున సింగరేణిలో కూడా జి. ఒ కి అదనంగా వేతనాలను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.జి.ఒ కి అదనంగా వేతనాలు చెల్లించె విషయమై అధ్యయనం చేయించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామి ఇచ్చారనీ ఆ హామీలు ఎక్కడ ఉన్నాయో సింగరేణి యాజమాన్యం సమాధానం చెప్పాలని అన్నారు. కాంటాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం లో సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడి జీతాలు వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద ఒకరోజు నిరసన దీక్ష వారి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు నాయకులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలోసింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు, వేల్పుల కుమారస్వామి, మేదరి సారయ్య, చిటికెల రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 6వ తేదీ వరకు శ్రీశ్రీ పట్టాలమ్మ తల్లి జాతర మహోత్సవాలు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 27 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని వట్టిగెడ్డ గ్రామంలో సోమవారం నుంచి వట్టిగెడ్డ గ్రామ దేవత శ్రీ శ్రీ పట్టాలమ్మ తల్లి జాతర తిరునాళ్ళు ఈ నెల 28 నుంచి మే 6వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ ఉత్సవ సమయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు స్థానికులు,గ్రామ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు ఎమ్మెల్యే మిరియాల శిరీషా విజయభాస్కర్ దంపతులు తదితరులు ఆర్థిక సహాయంతో గ్రామ పురవీధుల్లో ప్రజా రంజిక వినోదభరిత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ



కరీంనగర్, ( జనం రిపోర్టర్ ) : తెలంగాణలో అధిక జనాభా గల కురుమలకు సమ న్యాయం జరగాలంటే ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కడారి అయిలయ్య కురుమ అన్నారు.ఆదివారం రోజున కరీంనగర్ జిల్లా కురుమ సంఘం భవనములో జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కడారి అయిలయ్య కురుమ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగినది.సమావేశంలో అయిలయ్య మాట్లాడుతూ.... ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కులాల వారిగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్లలో కురుమ కార్పొరేషన్ లేకపోవడం చాలా విచారించదగ్గ విషయం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గల కురుమలకు ఇప్పటికైనా ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలన్నారు.తెలంగాణలో అధిక జనాభా గల కురుమలకు సమ న్యాయం జరగాలంటే ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సమగ్ర కులగనణలో అన్ని కులాల యొక్క , అతి తక్కువ శాతం ఉన్న కులాల జనాభాను లెక్కించి నప్పటికిని కురుమ కులం పేరును, కురుమ కులం జనాభా ఎంతో బి సి బి క్రమ సంఖ్య 11 జనాభా ఎంతో ప్రభుత్వం బహిరంగ పరచాలన్నారు.కురుమలను ఇతర వేరే కులంలో కలిపి చూపించడం చాలా అన్యాయం అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో కురుమల జనాభా ఎంతో కులగనణ సర్వే చేసినదాని ద్వారా బహిరంగ పర్చాలన్నారు. లేదా మా సంఘం ద్వారా మేము గ్రామ గ్రామాన తిరిగి ఏ గ్రామంలో ఎంత జనాభా ఉన్నదో లెక్కించి మేమే చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. దీనినైనా లెక్కలోకి తీసుకొని మా జనాభా ప్రాతిపదికన మాకు అన్ని రకాలుగా, అన్ని రంగాలలో అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఐలన్న అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ,రాష్ట్ర ఉపాధ్యక్షులు బీర్ల బీరయ్య కురుమ,రాష్ట్ర కార్యదర్శి ఎలుకపల్లి లచ్చయ్య కురుమ,జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె రాజు కురుమ, జిల్లా సలహాదారులు చెట్కూరి రాములు కురుమ,జిల్లా సహాయ కార్యదర్శి మేకల నర్సయ్య కురుమ,ట్రస్ట్ అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్ కురుమ,విద్యా కమిటీ అధ్యక్షులు పోలె శ్రీనివాస్ కురుమ, కురుమ వృత్తిదారుల సంఘం అధ్యక్షులు మీస బీరయ్య కురుమ, కురుమ మహిళా సంఘం అధ్యక్షురాలు కర్రే పావని కురుమ, కురుమ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సెవ్వల్ల అక్షయ్ కురుమ, గుంట అజయ్ కురుమ, కర్రె రవి కురుమ తదితర కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నిందితుడు అరెస్ట్,



రేపల్లె,, ( జనం రిపోర్టర్ ) : బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశముల మేరకు రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు పర్యవేక్షణలో రేపల్లె పట్టణ సీఐ శ్రీ మల్లిఖార్జునరావు ఈనెల 26.04.2025 వ తేదీ ఉదయము సుమా రు 11.00 గంటల సమయంలో రేపల్లె పట్టణం 7 వ వార్డుకి చెందినా దేవరపల్లి స్వరుపరాని భర్త లక్ష్మణరావు అను ఆమె కుమారుడు అయిన దేవరపల్లి నవీన్ కుమార్ ను అతన్ని కత్తితో నరికిన వ్యక్తి అయిన దేవరకొండ కోటేశ్వరరావు %o/శీ% సత్యం, 34 సంవత్సరములు, ఎరుకుల, గతములో జెడలవారి వీధి, 5 వ వార్డ్, రేపల్లె పట్టణము ప్రస్తుతము 7 వ వార్డ్, నీలా వారి వీధి, రేపల్లె పట్టణము అను అతన్ని ఈరోజు అనగా ది.27.04.25 వ తేదిన అరెస్ట్ చేసి రేమాండ్ నిమిత్తం కోర్ట్ కి పంపటమైనధని సీఐ మల్లికార్జున రావు తెలియజేశారు

## అమరచింత నుండి వరంగల్ కు తరలిన బీఆర్ఎస్ నాయకులు




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : భారత రాష్ట్ర సమితి 25 సంవత్సరాలు నిండిన సందర్భంగా రజతోత్సవ వేడుకలకు అమరచింత నుండి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆదివారం వరంగల్ కు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. అమరచింత మండలం నుండి వివిధ బస్సుల్లో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. వరంగల్ కు తరలిన వారిలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ముదిరాజ్ రమేష్ పట్టణ అధ్యక్షుడు అక్కల నరసింహులు గౌడ్ మాజీ ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎస్సే రాజు, మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, నాగభూషణం గౌడ్ అబ్రహం చిన్న బాలరాజు శానవాజ్ ఖాన్ పురుషోత్తం తోకది రమేష్ నాయుడు షంషేర్ మాజీ సర్పంచ్ గోపాల్ తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షుని గా ఆకుల సురేష్



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : బీసీ సంఘం జిల్లా ఉపాధ్యాక్షుని గా మండలం లోని కొలిమికుంట గ్రామానికి చెందిన ఆకుల సురేష్ ను నియమించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ నియామక ఉత్తర్వులను జారీ చేశారని తెలిపారు.కార్యక్రమం లో సురేష్ మాట్లాడుతు....తనపై నమ్మకంతో నియమించిన జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు లకు నియామకానికి సహకరించిన గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,బీసీ సంఘ సభ్యులు దొంగలి శ్రీధర్,మాచర్ల అంజయ్య కిరణ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం సురేష్ మాట్లాడుతూ....బిసి సంక్షేమ సంఘం లక్ష్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తానని, బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని ప్రభుత్వం బీసీలకు అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి తెలియజేస్తూ బీసీ హక్కుల గురించి అవగాహన కలగజేస్తానని సురేష్ అన్నారు.

## చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాద వాశాత్తు వ్యక్తి మృతి...



రంగారెడ్డి జిల్లా జనం న్యూస్ ప్రతినిధి శంకర్ పల్లి ( జనం రిపోర్టర్ ) : బుల్కాపూర్ గ్రామ శివారులో గల గూడెపు ఓడక కుంట లో (చెరువు) గడ్డం లక్ష్మయ్య (44) ఈ రోజు మధ్యాహ్నం అందాజ 12 గంటలకు శవంగా కనిపించడంతో, మృతుని భార్య గడ్డం జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విచారణ చేస్తున్న పోలీసులు.. భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు, తన భర్త నిన్న ఉదయం 10 గంటల నుండి కనపడటం లేదని, చుట్టు పక్కల వెతకగా ఈ రోజు ఇలా కనపడగా, తన భర్త కి మూర్ఛ లేదా ఫిట్స్ వస్తాయని, చేపల కోసం చెరువులోకి వెళ్ళగానే ఫిట్స్ వచ్చినట్లుగా కనపడుతుందని, గతంలో కూడా తన భర్త కి 4-5 సార్లు ఫిట్స్ వచ్చి కింద పడిపోయాడని తెలిపింది... మృత దేహాన్ని పోస్ట్ మార్టం చేసి కుటుంబ సభ్యులకు ఇచ్చి విచారణ చేస్తున్నామని శంకరపల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు...

## : ప్రలోబాలకు లొంగకుండా పార్టీ కోసం పని చేశాను కర్ర సత్యం పరసన్న



రామడుగు, ( జనం రిపోర్టర్ ) : జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న ఆదివారం రోజున కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడు నమిండ్ల శ్రీనివాస్ ని మరియాదపూర్వకంగా కలిసి తన బయోడేటా ను అందజేశారు.అనంతరంప్రసన్న మాట్లాడుతూ....గత 19 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యక్రమం లో పాల్గొంటూ 5000 ఓటర్లు గల గోపాలరావుపేట గ్రామం నకు 2014 నుండి 2024 వరకు ఎంపీటీసీ,సర్పంచ్ గా ప్రజా ప్రతినిధిగా పని చేశానని ఆ సమయంలో ఎవరు ఎన్ని ఒత్తిళ్ళకు గురి చేసినా పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ కి కష్టపడి పని చేశాను.కాబట్టి నామినేటెడ్ పదవి,కరీంనగర్ డీసీసీ అధ్యక్ష పదవికి మహిళా కోటలో తన పేరును సూచించవలసిందిగా కోరినట్లు ప్రసన్న తెలిపారు.

## ఆదివాసి,మావోయిస్టులపై సైనికుల దాడులు ఆపాలనీ డిమాండ్ చేస్తూ న్యూ డెమోక్రసీ నిరసన....

### ఈ.నరేష్ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి...




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 27. కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న నరమేధాన్ని ఆపాలని,ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలనీ, కర్రెగుట్ట ను చుట్టుముట్టిన సైనిక బలగాలు వెనక్కి రావాలి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా, గోదావరిఖని చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ. నరేష్. మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం మేధావులు నుండి పెద్ద ఎత్తున డిమాండ్ ముందుకు వస్తున్న ఇప్పటికైనా ప్రభుత్వం చర్చలకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ. జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్, జిల్లా నాయకులు ఏ వెంకన్న, బి అశోక్, చిలుక శంకర్, ఈ రామకృష్ణ,ఐ రాజేశం, గుండేటి మల్లేశం, కే మొగిలి ,బి బుచ్చమ్మ, ఈ మంగ, ఎడ్ల రవికుమార్, బి కొమరయ్య, ఎం కాంతయ్య, ఎస్ ప్రసాద్, దుర్గం పోచయ్య, స్వామి, నారాయణ, ప్రవీణ్.తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాళీపట్నం భూ సమస్యపై గ్రామ సభ.



మొగల్తూరు, ఏప్రిల్27 జనం రిపోర్టర్:కాళీపట్నం రెవెన్యూ గ్రామంలో జమిందార్, ఎస్టేట్ భూముల సమస్యలకు సంబందించి సోమవారం గ్రామ సభ నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ కె.రాజ్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈభూములకు సంబందించి జిల్లా జాలు ఎంట్ కలెక్టర్ మరియు సెటిల్మెంట్ అధికారి రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జగన్నాధపురం ఉన్నత పాతశాల ఆవరణలో మద్యాహ్నం 2.30 నిమిషాలకు గ్రామ సభ జరుగుతుందన్నారు. ఈ గ్రామ సభకు కాళీపట్నం రెవెన్యూ పరిధిలోని ఆరు గ్రామాల రైతులు పాల్గొనాల్సిందిగా తహసీల్దార్ కోరారు.

## నాచేపల్లిలో బొక్క బోర్లు పడి వ్యక్తి మృతి



గుడిబండ ( జనం రిపోర్టర్ ) : మండల పరిధిలో నాచేపల్లి గ్రామానికి చెందిన జి.గోవిందప్ప (60),తండ్రి లేట్ భూతప్ప, మాదిగ కులానికి చెందిన అను అతడు మతిస్థిమితం సరిగా లేక తన సొంత గ్రామములో ప్లాస్టిక్ డబ్బాలు, పేపర్లు ఏరుకొని జీవనం చేస్తుండేవారు శనివారం రాత్రి తన ఇంటి వద్ద బొక్క బోర్లు పడి మృతి చెందాడు, అతని మరణం పై అనుమానం వున్నదని,అతని భార్య భాగ్యమ్మ, ఫిర్యాదు చేయగా పిర్యాదు మేరకు గుడిబండ ఏఎస్ఐ రమణ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేయడమైనది


# అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ను, తక్షణమే సస్పెండ్ చేయాలి...

## ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 27. పెద్దపల్లి జిల్లా,అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలో ఆదివారం ఎస్సీ మాల కులానికి చెందిన మాజీ ఎంపీపీ ఉరుమెట్ల రాజలింగం ను, అతని భార్యను అకారణంగా ఎస్సీ మాల కులం పేరుతో దూషించి, అవమానపరిచిన అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి, దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ని వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగింది. సాక్షాలను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున అంతర్గం తాసిల్దార్ రవీందర్ పటేల్ ని సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం అనంతరం ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపెల్లి బాపయ్య మాట్లాడుతూ, కాలయాపన చేయకుండా తక్షణమే తూము రవీందర్ ను అరెస్టు చేయాలని పోలీస్ అధికారులను కోరారు. ఈనెల 24వ. తేదీన అంతర్గాం మండలం మురు మూరు గ్రామంలో గ్రామ సభకు స్పెషల్ ఆఫీసర్ గా వచ్చిన తహసిల్దార్ తూము రవీందర్ ను మాజీ ఎంపీపీ భార్య ఉరుమెట్ల సుజాత, సార్, మా ఇంటి వద్ద డ్రైనేజీ వ్యవస్థ బాగా లేక దుర్వాసన వస్తుందని పరిశీలించమని కోరినందుకు, ఉరిమెట్ల సుజాతను మీ ఎస్సీ కులపొలంతా ఇంతే అంటూ నన్ను డ్రైనేజీ చూడమంటావా అని ఆమెపై కులం పేరుతో దుర్భాషలాడారని అన్నారు. గ్రామపంచాయతీకి వెళ్లిన తహసిల్దార్,, కొద్దిసేపటికి బయటకు వచ్చాడు, ఇంతలో ఉరుమెట్ల సుజాత భర్త మాజీ ఎంపీపీ, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజు ఠాకూర్ అనుచరుడు ఉరుమెట్ల రాజలింగం, గ్రామపంచాయతీ గేటు వద్ద కు రావడంతో ఏమి రాజలింగు మీ బుద్ధి పోనిచ్చుకోరా,,, నన్ను డ్రైనేజీ చూడమంటారా, నా పేరు తూము రవీందర్ పటేల్, తహసిల్దార్ సంఘానికి జిల్లా అధ్యక్షుడిని నన్ను డ్రైనేజ్ చూడమంటారా అంటూ అందరి ముందే మీ మాల కులపొలంతా ఇంతే అంటూ అందరి ముందే కులం పేరుతో అవమానించారు అని అన్నారు. బాబాసాహెబ్ రాసిన భారత రాజ్యాంగం లో బతుకుతున్నాము, రాచరిక వ్యవస్థలో లేము తూము రవీందర్ పటేల్ అనిపించుకోవాలనుకుంటే ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేయాలన్నారు. తూము రవీందర్ ప్రజలకు సేవకుడే కానీ ప్రజలను పాలించేవాడు కాదని, పటేల్ అనిపించుకునే కుతుహలం అంతుంటే తక్షణమే ఉద్యోగానికి రాజీనామా చేయాలని దళిత సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ ఎస్టీ బాధితుడు మాజీ ఎంపీపీ ఉరుమెట్ల రాయలింగు , ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు భుప్పక సంతోష్ మహారాజ్ ,కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ ,కుల వివక్ష పోరాట సమితి పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి కల్లేపల్లి అశోక్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్, మాదిగ మిత్ర మండలి పెద్దపెల్లి ప్రధాన కార్యదర్శి ఇలుగురాళ్ల సంతోష్,ఈ కార్యక్రమంలో కుల వివక్ష పోరాట సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ముదుంపెల్లి శ్రావణ్, అంతర్గాం మాజీ వైస్ ఎంపీపీ కొదురుపాక పవన్, కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా ప్రచార కార్యదర్శి జూల లింగయ్య, బిజెపి జిల్లా నాయకులు బాలల స్వామి, పెద్దపెల్లి ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి కట్కూరి సందీప్, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి జూల రాజేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం అంతర్గాం మండల అధ్యక్షుడు ఇండపెల్లి రవి, దళిత సంఘాలు బీసీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈరోజు శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రామునాయుడు గారు లక్ష రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న



పెందుర్తి ( జనం రిపోర్టర్ ) : శాసనసభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు గారు మరియు మాజీ అనకాపల్లి శాసనసభ్యులు ఏపీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ గారు మరియు విశాఖ జీవీఎంసీ (మేయర్) పీలా శ్రీనివాసరావు గారు సమక్షంలో పెందుర్తి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయ నిర్మాణం కొరకు కీర్తిశేషులు శ్రీ గొర్లె చిన్న అప్పలనాయుడు మరియు వారి భార్య సత్యవతి



దంపతుల కుమారుడు శ్రీ గొర్లె రాము నాయుడు మరియు భార్య రత్నమాల, కుమారుడు ప్రత్విక్ నాయుడు, కుమార్తె సోహితా నాయుడు కలిసి కుటుంబ సమేతంగా 1,00,000/-లక్ష రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేగి పరమేశ్వర రావు గారు వేగి దివాకర్ గారు సానాపతి సోమశేఖర్ గారు రాజు గారు హరి గోపాల్ గారు సబ్బవరపు రవి నాగేశ్వరరావు గోవింద్ రాష్ట్ర స్థాయి, నియోజకవర్గస్థాయి నాయకులు కార్యకర్తలు కూటమి సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఈరోజు శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా శ్రీమతి నాదెళ్ల జ్యోతి గారు విరాళం. ఈ కార్యక్రమంలో



( జనం రిపోర్టర్ ) : మాజీ అనకాపల్లి శాసనసభ్యులు ఏపీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ గారు పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లే రాము నాయుడు గారు సమక్షంలో పెందుర్తి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయ నిర్మాణం కొరకు శ్రీ నాదెళ్ల ప్రశాంత్ గారు మరియు శ్రీమతి నాదెళ్ల జ్యోతి గారు వారి కుటుంబ సభ్యులు 11,116/-( పదకుండు వేల నూట పదాహరు రూపాయలు) విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కావున ఆ చల్లని తల్లి శ్రీ మరిడిమాంబ అమ్మవారు వారికి వారి కుటుంబ సభ్యులకు అష్ట ఐశ్వర్యాలు,ఆయురారోగ్యాలు కల్పించాలని కోరుకుంటూ ఇట్లు, ఆలయ నిర్మాణ కమిటీ, పెందుర్తి మరిడిమాంబ దేవాలయం.

## అమరచింత మండల బీజేపీ పదాధికారుల సమావేశం



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :అమరచింత మండలంలోని కిష్టంపల్లి గ్రామంలో మల్లా రెడ్డి ఇంటి ఆవరణలో బీజేపీ మండల అధ్యక్షురాలు మంగా లావణ్య అంజి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు అమరచింత మండల కమిటీ ప్రభారీ సోమశేఖర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ హరీష్ , మేర్వ రాజు , భీంరెడ్డి గారు మాట్లాడుతూ బిజెపి పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలని, పదవుల కంటే పార్టీ ముఖ్యమని, పార్టీకి పనిచేసిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అనంతరం నూతన మండల పార్టీ కార్యవర్గములో ఉత్సాహవంతుల పేర్లను సేకరించి జిల్లా అధిష్టానానికి పంపించారు.సమావేశం అనంతరం



చంద్రఘడ్ భూత్ అధ్యక్షులు శ్రీకాంత్ తండ్రి వారంరోజుల క్రితం మరణించిన విషయాన్ని తెలుసుకొని బాధితుని ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులని పరామర్శించారు. అలాగే ఈర్లదిన్నె గ్రామంలో మల్లారెడ్డి బావమరిది బీజేపీ కార్యకర్త గత కొంతకాలంగా ఆరోగ్య రీత్యా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి త్వరగా కోలుకోవాలని బీజేపీ పార్టీ మీకు ఎప్పుడూ అండగా ఉంటుందని దైర్యం చెప్పారు. ఈ సమావేశంలో పారుపల్లి సురేష్,మంగ అంజి,రాజు, వెంకట్రాములు,నర్సిమ్మ, సురేందర్, మల్లేష్, రంగా రెడ్డి,రామకృష్ణా రెడ్డి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే వాల్ పోస్టర్స్ ను విడుదల చేసిన ఏఐటియుసి నాయకులు....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 27. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆద్వర్యంలో 139వ. మేడే వాల్ పోస్టర్స్ ను నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం పాల్గొని మాట్లాడుతూ, 2025 మే 1న. జరిగే 139వ. మేడే వేడుకలను సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని గనులు, డిపార్ట్మెంట్స్, ఓసిపి లలో కార్మిక వర్గం ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సింగరేణి లో కొత్త గనుల కోసం, సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 40 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, తదితర సమస్యల పై మేడే స్ఫూర్తితో ఏఐటియుసి పోరాటాలు నిర్వహిస్తుందని, దేశ వ్యాప్తంగా మే 20న. జరిగే సమ్మె ను విజయవంతం చేయాలని, కార్మికుల కు గుర్తింపు సంఘం ఏఐటియుసి ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందని, ఇంకా అనేక సమస్యల్ని పరిష్కరించడానికి యాజమాన్యం తో స్ట్రక్చర్ సమావేశాల్లో మాట్లాడడం జరుగుతుందని, సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు సిద్దమల్ల రాజు, ఎం.చక్రపాణి, చెప్యాల భాస్కర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, నాయిని శంకర్, అజిమొద్దిన్, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్,బి సమ్మయ్య, ఇజ్జగిరి రాజు, నారగోని వెంకటేశ్వర్లు, ఎజ్జ రాజయ్య, సోషల్ మీడియా ఇంచార్జీ చంద తిరుపతి, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి గారు.!!!



ఏప్రిల్ 27 (జనం రిపోర్టర్):సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్మన్ కీ బాత్ – ప్రతి భారతీయుడి గుండె చప్పుడు – బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి – గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి. ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సురాబాద్ డివిజన్ పరిధిలో మల్లికార్జున నగర్ కమ్యూనిటీ హాల్లో జరిగిన మన్ కీ బాత్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారు,రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రధాని మోడీ గారి నాయకత్వం దేశ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచిందని, మన్ కీ బాత్ వేదికగా ప్రజల సమస్యలు, అభిప్రాయాలు నేరుగా తెలుసుకొని పరిష్కార మార్గాలు సూచించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరిచారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి సామాన్యుడి జీవితంలో సానుకూల మార్పులు తీసుకొచ్చాయని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి గారు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి గారు, ఎల్బీనగర్ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ గారు, లింగాల దశరథ గౌడ్ గారు, బీజేపీ డివిజన్ సీనియర్ నాయకులు మహిళా మోర్చ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అకాల వర్షాలకు నష్టపోతున్న వరి, మొక్కజొన్న, మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని భీమ్ ఆర్మీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు క్రిష్ణ భీమ్ డిమాండ్ చేశారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా పరిధిలోని పరిధిలోని పలు గ్రామాలలో గత నాలుగు రోజుల నుండి భారీ వర్షం పడడం వల్ల తడిసిన వరి ధాన్యాన్ని కూడా తేమతో సంబంధం లేకుండా ప్రభుత్వ మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్. చేశారుచేతికందొచ్చిన పంట నేలపాలైంది. కష్టాలకు ఎదురీది పంటలు సాగు చేసిన రైతులను.. అకాల వర్షాలు నట్టేట ముంచాయి. నోటి కాడి బుక్క నీటిపాలడంతో దిక్కుతోచక తలలు పట్టుకున్నారు. ప్రకృతి ప్రకోపానికి నష్టపోయిన పంటలను గుర్తించి ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు అకాల వర్షం.. అపార నష్టంఆరుగాలం కష్టమంతా వృధా అయింది. రాత్రింబవళ్లు పడిన శ్రమంతా నీటిపాలైంది. అకాల వర్షం అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చింది. వరణుడి ప్రకోపం.. రైతులకు తీరని శోకాన్ని కలిగించింది. ఓవైపు భానుడి భగభగలతో ప్రజలు ఉక్కపోతకు గురవుతుంటే.. మరోవైపు ఈదురుగాలతో కూడిన వడగళ్ల వర్షాలు రైతుల్ని దెబ్బతీస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట పనికి రాకుండా పోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది..మామిడి రైతులను వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. మామిడి కాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కాయలన్నీ నేలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. మరోవైపు కోతకు వచ్చిన వరి నేలవాలగా, కల్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. అప్పులు చేసి పంటకు పెట్టుబడిగా పెడితే.. కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నారు కళ్లెదుటే ధాన్యం నీళ్లలో కొట్టుకుపోవడంతో కర్షకులు కన్నీటిపర్యంతమయ్యారు. ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు ప్రభుత్వ క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని భీమ్ ఆర్మీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు క్రిష్ణ భీమ్ డిమాండ్ చేశారు.

## ప్రపంచ యాత్రికుడిని అభినందించిన సనపల వరప్రసాద్






మాధవధార (జనం రిపోర్టర్) : పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ముర్షిదాబాద్ ప్రాంతం నుంచి సైకిల్ పైన ప్రపంచ యాత్ర మొదలుపెట్టి ఆదివారం మాధవధార మీదుగా వెళుతున్న ప్రపంచ యాత్రికుడుని సనపల వరప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయనతో కొంతసేపు ముచ్చటించి ఆయనను అభినందించారు. ఇందులో భాగంగా ఆయన చేస్తున్నటువంటి యాత్రలో ఎదురైన ఇబ్బందులు, సమస్యలు,ఆహ్లాదకరమైన వాతావరణాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. సైకిల్పై ప్రపంచాన్ని చుట్టడం అనేది చాలా సాహసోపేతమైన చర్య అని కొనియాడారు. స్థానికలతో కలిసి సైకిల్ యాత్రికునికి పండ్లు,పండ్ల రసాలను అందజేశారు. కార్యక్రమంలో లాయరు సనపల నాగచంద్రుడు, ఉమాపతి మాస్టర్ ఉన్నారు.

# ఎల్కతుర్తి బహిరంగ సభలో కెసిఆర్ మాయమాటలు విని ఎవరు మోసపోవద్దు విసం సురేందర్ రెడ్డి



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : ఎల్కతుర్తి బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి ఎల్కతుర్తి బహిరంగ సభలో ఈరోజు మాయ మాటలు చెప్పి మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడు ఆయన అధికారంలో ఉన్నప్పుడు రైతులం గాని పేద ప్రజలను గాని కనీసం పార్టీ నాయకులు పట్టించుకోలేదు ఈరోజు రైతుల పైన ప్రేమ చూపడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నది రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి పది సంవత్సరాల్లో ఏ ఒక్క రైతుకు కూడా రుణమాఫీ చేయలేదు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆర్థిక సంక్షేమలో ఉన్న ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగింది రైతులు పండించిన పంటలకు ప్రభుత్వ మద్దతు ధర కొనుగోలు చేసి రైతులకు వరి ధాన్యానికి 500 రూపాయలు బోనసు చెల్లించడం జరిగింది మీ ప్రభుత్వంలో రైతులు కొనుగోలు సెంటర్ లేక రోడ్లెక్కి ధర్నా లు చేసి లారీలు ట్రాక్టర్ ల లో సొంత పైసలు పెట్టి వడ్లు తరలించడం జరిగింది అయ్యా కేసీఆర్ ఈరోజే ఫామ్ హౌస్ నుండి పండుకొని లేచి రైతుల గురించి మాట్లాడే ముందు మీరూ ఒకసారి మాట్లాడే ముందు రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు సెంటర్లు మార్కెట్ నుంచి రిపోర్ట్ తెప్పించుకొని మాట్లాడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం రైతే రాజు అని నిరూపించి వ్యవసాయం పండుగలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిరూపించడం జరిగింది కష్టకాలంలో కూడా రైతు భరోసా రైతులకు ఇవ్వడం జరుగుతుంది. ఈరోజు దయ్యాలు వేదాలు వల్లించినట్టు మాట్లాడినారూ ధరణి తీసుకొచ్చి కెసిఆర్ కుటుంబం కొరకే. ఈరోజు భూ భారతి చట్టం తీసుకొచ్చి రైతులకు ఎంత మేలు చేయడం జరిగింది కెసిఆర్ మాటలను తెలంగాణ ప్రజలు నమ్మబోరని తెలియజేశారు వీసం సురేందర్ రెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్. వరంగల్. జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు.

# వాడవాడల అరుణ పతాకాన్ని ఆవిష్కరించండి











పెదకాకాని (జనం రిపోర్టర్) :ప్రపంచ కార్మిక పర్వదినం మేడే రోజున వాడవాడల అరుణ పతాకాలను ఆవిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం రామారావు పిలుపునిచ్చారు. ఆదివారం పెదకాకానిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను చట్టాలను కాలురాస్తున్నాయని కార్మికులకు అన్యాయం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకరించాలని పిలుపునిచ్చారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తుందని, భారత రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లకు ప్రమాదం వాటిల్లే పరిస్థితులు వచ్చాయని ఈ విధానాలను ప్రజలందరితో ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న మేడేను వాడవాడల జరపాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి నాన్నపనేని శివాజీ మాట్లాడుతూ అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని స్కీం వర్కర్స్ కు గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు జరపాలని కోరారు పెదకాకాని మండలంలో ప్రభుత్వ భూములను నివాస ఉంటున్న పేద వర్గాలకు ఇళ్ల పట్టాలను ఇవ్వాలని అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, వివిధ రకాల పెన్షన్ ఇవ్వాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం శ్రీనివాస్ రాజా రమేష్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలి




పెదకాకాని (జనం రిపోర్టర్) :పాశం రామారావుఉగ్రవాదాన్ని అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం రామారావు డిమాండ్ చేశారు. కాశ్మీర్లో ఉగ్రవాదుల చర్య అమానుషమని అమాయకులపై కాల్పులు హేయమైనా చర్యగ అభివర్ణించారు. నిఘా వర్గాలకు సమాచారం ఉన్న ముందు జాగ్రత్త చర్యలు చేపట్టకపోవడం వల్లనే ఇలాంటి సంఘటన జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న దేశానికి నష్టాన్ని చేకూరుస్తుందని అన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం నిఘా వర్గాల మేలుకొలిపి ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన వారికి సంఘీభావంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ ఎం శ్రీనివాస్ రాజా రమేష్ బాబురావు యు శివయ్య నాగేశ్వరరావు మస్తానమ్మ ఎస్ కే జానీ భాష తదితరులు పాల్గొన్నారు.

# పహల్గామ్ ఉగ్రదాడిలో అమరులైన వారికి అశ్రునివాళి







గుంటూరు(జనం రిపోర్టర్) :గుంటూరు రైల్వే శాఖ గుంటూరు వారి ఆధ్వర్యంలో పహల్గామ్ ఉగ్రదాడిలో అమరులైన వారికి అశ్రు నివాళి అర్పించినటువంటి రైల్వే శాఖ అధికారులు పోలీస్ పెరడ్ గ్రౌండ్ నుంచి కొవ్వొత్తుల ర్యాలీతో రైల్వే స్టేషన్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు స్కౌట్స్ అండ్ గైడ్స్ మరియు రైల్వే అధికారులు పెద్ద నెత్తున పాల్గొని ఈ ర్యాలీలో చనిపోయిన అమరులైనటువంటి వారికి ఘనంగా నివాళులర్పించారు జై భారత మాత కు జై అంటూ నినాదాలతో క్యాండిల్ ర్యాలీలో పాల్గొని వారి యొక్క సంఘీభావం తెలియ చేస్తూ వారి ఆత్మలకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలు కేంద్ర ప్రభుత్వం ఆదుకొని ఎవరైతే ఉగ్రవాదులు ఉన్నారో వారిని వేరిపారాయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయానికి అందరం కట్టుబడి ఉండాలని తెలియజేశారు చనిపోయిన కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ ఇలాంటి దాడులు చేయటం హేమమైన చర్యని ఒక మతం పేరిట ఇలాంటి దాడులు సరికాదని యావత్ భారతదేశం దీన్ని తీవ్రంగా ఖండిస్తుందని భవిష్యత్తులో ఉగ్రవాదులు పైన తీసుకుని ఎలాంటి చర్యలనైనా భారతదేశ పౌరులుగా దాన్ని స్వాగతించాలని ఉగ్రవాదం అనేది లేకుండా చేయాలని ప్రజల కోరుకుంటున్నారని తెలియపరిచారు ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసినటువంటి రైల్వే శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ డిస్టిక్ ప్రెసిడెంట్ శ్రీమతి సుదీష్ట సేన్ డివిజనల్ రైల్వే మేనేజర్ గుంటూరు. వైస్ ప్రెసిడెంట్. అండ్ ఎడిఆర్ ఎం. కే. సైమాన్ మరియు డిస్టిక్ సెక్రెటరీ. డిపిఓ. షహబాజ్ హానుర్ మరియు ఇతర రైల్వే అధికారులు స్పెట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు రైల్వే సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు

# లింగంపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల పనిలో అంతరాయం..!!

## నా గ్రామం నా ఇష్టం అంటున్న రియల్ ఎస్టేట్ నర్సింలు..!! ప్రభుత్వం ఇచ్చేది ఒక హామీ చేసేది ఒక పని..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట (జనం రిపోర్టర్) : నవాబుపేట మండల పరిధిలోని లింగంపల్లి



గ్రామంలో ఉపాధి ఆమె కూలీల ఆధ్వర్యంలో జరుగుతున్న సందర్భంగా నేను చెప్పిందే చేయాలి అంటున్నా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు. ఎవరికి చెప్పుకున్నా నాకు ఎలాంటి అభ్యంతరం లేదంటున్న ఆవేదన చేస్తున్న నరసింహులు. లింగంపల్లి గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ఉపాధి హామీ కూలీల ఆధ్వర్యంలో భూమి లేవాలి చేయాలని అదే సారి జారీ చేసిన మండల అధికారి ఏపీవో లక్ష్మీదేవి ఆదేశాలను దొంగల తొక్కుతున్న పీల్ అసిస్టెంట్ నర్సింలు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు గ్రామ ప్రజల్లో ఉన్న రైతుల ఆదేశాల మేరకు భూమి లేవర్ చేయించే విధంగా ఉపాధి ఆమె కూలీల మేరకు ఆదేశాలను ఇచ్చిన మేరకు



వీళ్లు అసిస్టెంట్లు దొంగల తొక్కుతున్నారని లింగంపల్లి గ్రామానికి చెందిన గొల్ల సత్యమ్మ పేర్కొన్నారు. లింగంపల్లి గ్రామంలోని అన్నము ఎరగని ఆదేశాల మేరకు గొల్ల సత్తమ్మ. అన్నము పెరుగని అమాయకురాలు అయినటువంటి సత్తెమ్మకు ఆరుగురు కుమార్తెలను జన్మనిచ్చారు. ఆఖరి కుమార్తె అయినటువంటి అలవేలు భూమిని ఉపాధి హామీ కూలీల వద్ద పని చేయించాలని ఆదేశాలు కోరిన అలివేలును రిలేషన్లు నరసింహులు దొంగల తొక్కినారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నేను చెప్పింది ఒక పని చేసింది ఒక పని అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నాకు ఉన్న రెండు ఎకరాల పొలంలో నా ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె కోరుకున్నారు.

# క్రికెటర్ల భద్రతకు ‘వజ్ర సూపర్ షాట్’.. డ్రోన్లను కూల్చేస్తుందిలా?




పహల్గామ్ ఉగ్రదాడి యావత్ భారతదేశం ఉలిక్కిపడింది. టెర్రరిస్ట్‌ల అటాక్‌తో అప్రమత్తమైన భారత సైన్యం పలు ప్రాంతాల్లో భద్రతను పెంచింది. ఈ నేపథ్యంలోనే బీసీసీఐకూడా కీలక నిర్ణయం తీసుకుంది. పహల్గామ్ ఉగ్రదాడి యావత్ భారతదేశం ఉలిక్కిపడింది. టెర్రరిస్ట్‌ల అటాక్‌తో అప్రమత్తమైన భారత సైన్యం పలు ప్రాంతాల్లో భద్రతను పెంచింది. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ కూడా కీలక నిర్ణయం తీసుకుంది. ఐపీఎల్‌లో ఆటగాళ్ల భద్రత కోసం ‘వజ్ర సూపర్ షాట్’ అనే సరికొత్త అస్త్రాన్ని ఉపయోగిస్తోంది. దాంతో, మ్యాచ్ సమయంలో డ్రోన్ల ద్వారా గగనతల దాడుల్ని నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇంతకూ ఈ పరికరం ఎలా పని చేస్తుందంటే..?వజ్ర సూపర్ షాట్ అనేది ప్రత్యేకమైన యాంటీ డ్రోన్(పరికరం. డ్రోన్ దాడులను సమర్థంగా అడ్డుకునే ఈ అస్త్రాన్ని భారత్‌కే చెందిన ‘బిగ్ బాంగ్ బూమ్ సొల్యూషన్స్’(%దీఅస్త్ర అనే ప్రైవేట్ కంపెనీ తయారు చేసింది. ఈ డివైజ్‌ను సులువుగా వెంట తీసుకెళ్లవచ్చు. దీని సాయంతో మైదానంలో డ్రోన్ దాడులను నివారించడం సాధ్యమేనంటున్నారు నిపుణులు. ఈ పరికరం నాలుగు కిలోమీటర్ల ఎత్తులో ఉన్న శత్రు డ్రోన్‌లను పసిగట్టగలదు.

## రేడియో సిగ్నల్స్ ద్వారా

రేడియో సిగ్నల్స్‌ను పంపించడం ద్వారా వజ్ర సూపర్ షాట్ సదరు డ్రోన్ నియంత్రణను దెబ్బతీస్తుంది. దాంతో.. శత్రువులు ఆ డ్రోన్‌ను ఉపయోగించలేరు. అనుమానిత డ్రోన్లను నిర్వీర్యం చేశాక.. వజ్ర సూపర్ షాట్ తిరిగి యథాస్థానానికి చేరుకుంటుంది. తద్వారా స్టేడియం పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గస్తీ కాస్తుందీ యాంటీ డ్రోన్ పరికరం. ఏప్రిల్ 26న ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్(%ఖఖ=%), పంజాబ్ కింగ్స్(%్రాబఅయిుఎ ఖఅఅస్త్రం%) మ్యాచ్ సమయంలో దీన్ని తొలిసారి వినియోగించారు. ఐపీఎల్ మ్యాచ్‌లు జరిగే ప్రతి మైదానంలో ఇప్పుడీ ఈ యాంటీ డ్రోన్ డివైజ్‌ను వాడుతున్నారు.

# బంజారాహిల్స్‌లో 1.5 కేజీల గంజాయి స్వాధీనం



అడ్డదారిలో డబ్బులు సంపాదించేందుకు గంజాయి విక్రయిస్తున్న యువకుడిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్, ఏప్రిల్ 27 : అడ్డదారిలో డబ్బులు సంపాదించేందుకు గంజాయి విక్రయిస్తున్న యువకుడిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెం 10లోని ఉదయ్‌నగర్‌లో నివాసం ఉంటున్న బి.రఘు(25) సమీపంలోని స్టార్ ఆస్పత్రిలో కార్డియాలజీ ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తుంటాడు. ఇటీవల రఘుకు మహారాష్ట్రలోని బీడ్ జిల్లాకు చెందిన షేక్ అమ్జాద్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. తాను గంజాయి తీసుకువచ్చి ఇస్తానని, దాన్ని కస్టమర్లకు అమ్మితే భారీగా లాభాలు వస్తాయని అమ్జాద్ చెప్పడంతో గత కొంతకాలంగా రఘు గంజాయి విక్రయిస్తున్నాడు.బంజారాహిల్స్ రోడ్ నెం 13లోని శ్మశానవాటిక, అంబేద్కర్ నగర్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న హెచ్ న్యూ విభాగం సిబ్బంది, బంజారాహిల్స్ పోలీసులు నిఘా పెట్టారు. నిందితుడు శ్మశానవాటికలోకి రాగానే అతడిని అదుపులోకి తీసుకుని తనిఖీ నిర్వహించగా బ్యాగులో 1.5 కేజీల గంజాయి లభ్యమయింది. అదుపులోకి తీసుకుని విచారించగా తాను అమ్జాద్ వద్ద నుంచి గంజాయి కొని చిన్న చిన్న ప్యాకెట్లలో పెట్టి అమ్ముతున్నానని, రూ.250 నుంచి రూ. 300 చొప్పున విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. ఈ మేరకు నిందితుడు రఘు వద్దనుంచి 1.5 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు రఘుతో పాటు షేక్ అమ్జద్ మీద ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. నిందితుడు రఘును అరస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# మా 130 అణ్వాయుధాలు భారత్ కోసమే..! పాక్ మంత్రి అబ్బాసి ప్రేలాపనలు..!

## పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య సంబంధాలు మరింత దిగజారాయి. భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటుండడంతో దాయాది దేశం ఆందోళనకు గురవుతున్నది.



పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య సంబంధాలు మరింత దిగజారాయి. భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటుండడంతో దాయాది దేశం ఆందోళనకు గురవుతున్నది. అయితే, ఆ దేశ నాయకులు మాత్రం భారత్‌పై ప్రేలాపనలు పేలుతూనే ఉన్నారు. తాజాగా పాకిస్తాన్ మంత్రి హనీఫ్ అబ్బాసి అణుదాడి చేస్తామంటూ భారత్‌కు హెచ్చరికలు చేశారు. పాకిస్తాన్ వద్ద భారత్ కోసం 130 అణ్వాయుధాలను సిద్ధం చేసి ఉంచామన్నారు. భారత్ సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దుచేసి నీటి సరఫరాను నిలిపివేస్తే.. యుద్ధానికి సిద్ధంగా ఉండాలన్నారు. మన వద్ద ఉన్న సైనిక పరికరాలు, మన వద్ద ఉన్న క్షిపణులు ప్రదర్శన కోసం కాదని.. మన అణ్వాయుధాలను ఎక్కడ మోహరించామో ఎవరికీ తెలియదతెలియదన్నారు.నేను మళ్లీ చెబుతున్నాను ఈ బాలిస్టిక్ క్షిపణులు అన్నీ భారతదేశాన్ని లక్ష్యంగానే ఉన్నాయన్నారు. వాణిజ్య సంబంధాలు, భారత్ తన చర్యల కఠిన పరిణామాలను గ్రహించడం ప్రారంభించిందని హనీఫ్ అబ్బాసి పేర్కొన్నారు. పాకిస్తాన్ వైమానిక ప్రాంతాన్ని మూసివేయడంతో రెండు రోజుల్లోనే భారత విమానయాన రంగంలో గందరగోళం నెలకొందని.. పరిస్థితి ఇలాగే కొనసాగితే, భారత విమానయాన సంస్థలు పది రోజుల్లోనే దివాళా తీస్తాయన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి భారతదేశం తన భద్రతా వైఫల్యాలను అంగీకరించడానికి బదులుగా పాకిస్తాన్‌ను నిందిస్తోందన్నారు. భారతదేశం నిర్ణయాల తర్వాత పాకిస్తాన్ సైతం అన్ని పరిణామాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

# భారత్‌పై దాడి కోసం 130 అణు బాంబులు..

## పాక్ మంత్రి సంచలన వ్యాఖ్యలు



ఇస్లామాబాద్: పాకిస్తాన్ రైల్వే మంత్రి హనీఫ్ అబ్బాసీ బహిరంగంగా బెదిరింపులకు దిగాడు. భారత్‌పై దాడి చేసేందుకు పాకిస్తాన్ 130కి పైగా అణు ఆయుధాలతో పాటు ఘోరి, షాహీన్, ఘజ్నవి మిసైళ్ళను సిద్ధం చేసినట్లు మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. రాక్షసత్వానికి పరాకాష్ఠగా నిలిచిన పహల్గాం ఉగ్రదాడిపై రగిలిపోతున్న భారత్ తన చర్యల ద్వారా దాయాదిని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. సింధూ నదీ జలాల నిలిపివేత, పాకిస్తాన్ జాతీయుల వీసాలు రద్దు, ఇతర వాణిజ్య సంబంధాలను నిలిపివేసింది. దీంతో ఏం చేయాలో పాలుపోక దీనంగా చూస్తోంది. ఈ క్రమంలో హనీఫ్ అబ్బాసీ భారత్‌ను కవ్వించే ప్రయత్నం చేశారు. భారత్ ఇండస్ వాటర్ ఒప్పందాన్ని నిలిపివేస్తే యుద్ధానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. యుద్ధం చేసేందుకు తాము సన్నంద్ధంగా ఉన్నామని, దేశ వ్యాప్తంగా అణు ఆయుధాల్ని సిద్ధం చేశామన్నారు. ఆ అణు ఆయుధాలు ప్రదర్శన కోసం కాదని, భారత్‌పై దాడి చేసేందుకేనని చెప్పారు. స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. 'నీటి సరఫరాను ఆపితే మనతో యుద్ధం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉండాలి. మన వద్ద ఉన్న సైనిక పరికరాలు, మిసైళ్ళు ప్రదర్శన కోసం కాదు. మన అణు ఆయుధాలు ఎక్కడ ఉన్నాయో ఎవరికీ తెలియదు. నేను మళ్లీ చెబుతున్నాను, ఈ బాలిస్టిక్ మిసైళ్ళు, అవన్నీ భారత్‌పై దాడి చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. అంతకుముందు పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ దేశం గత మూడు దశాబ్దాలుగా ఉగ్రవాద సంస్థల్ని పెంచి పోషించిందని ఒప్పుకున్నారు. దాని ఫలితమే ఈ దుర్భర పరిస్థితులకు కారణమని పశ్చాత్తాపం వ్యక్తం చేశారు.

# సరిహద్దుల్లో టెన్షన్..

## విధ్వంసక క్షిపణి పరీక్ష చేపట్టిన భారత్



ఢిల్లీ: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. భారత సరిహద్దుల్లో పాక్ ఆర్మీ కవ్వింపు చర్యలకు పాల్పడుతూ కాల్పులు జరుపుతోంది. ఈ నేపథ్యంలో ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు భారత నౌకాదళం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా విధ్వంసక క్షిపణులను పరీక్షించింది. వివరాల ప్రకారం.. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో భారత నౌకాదళం సిద్ధమవుతోంది. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అరేబియా సముద్రంలో నౌకా విధ్వంసక క్షిపణులను పరీక్షించింది. సముద్ర జలాల్లో ఎప్పుడైనా.. ఎక్కడైనా భారత ప్రయోజనాలను కాపాడేందుకు ఇండియన్ నేవీ సిద్ధమని ప్రకటించింది. ఈ మేరకు క్షిపణి పరీక్షలకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. అయితే, మూడు రోజుల క్రితమే భారత్ ఇదే సముద్రంలో మీడియం రేంజ్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ (ఎంఆర్-ఎస్ఏఎం)తో సీ స్కిమ్మింగ్ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్ ఐఎన్ఎస్ సూరత్ తొలిసారి గగనతలంలో వస్తున్న లక్ష్యాన్ని అత్యంత కచ్చితత్వంతో ఛేదించింది. ఈ మేరకు నౌకాదళం వీడియోను విడుదల చేసింది. సీ స్కిమ్మింగ్ టార్గెట్‌ను కచ్చితమైన సమన్వయంతో విజయవంతంగా ఛేదించినట్లు వెల్లడించింది. సముద్ర మార్గంలో రాడార్లను తప్పించుకోవడానికి నీటిపై అతి తక్కువ ఎత్తులో వచ్చే డ్రోన్లు, క్షిపణులు వంటి వాటిని సీ స్కిమ్మింగ్ టార్గెట్‌లుగా పేర్కొంటారు.

# ఢిల్లీలో ఎంత మంది పాకిస్తాన్ జాతీయులు ఉన్నారంటే..

## ఐబీ జాబితాలో షాకింగ్ గణాంకాలు..!



పహల్గాం దాడి ఘటన అనంతరం పాకిస్తాన్‌పై భారత్ కఠినంగా వ్యవహరిస్తూ వస్తున్నది. ఈ క్రమంలో పాకిస్తానీలను స్వదేశానికి పంపేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అనేక రాష్ట్రాల్లో ఆయా ప్రాంతాల్లో ఉంటున్న పాకిస్తానీ పౌరులను తిరిగి ఆ దేశానికి పంపే పనిలో పడ్డాయి. అయితే, దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 5వేల మంది పాకిస్తానీలు పౌరులు ఉన్నట్లుగా గుర్తించారు. భారత నిఘా విభాగం ఈ మేరకు జాబితాను ఢిల్లీ పోలీసులకు అందించింది. ఢిల్లీలో నివాసం ఉంటున్న 5వేల మంది పాకిస్తానీ పౌరుల జాబితాను ఐబీ ఢిల్లీ పోలీసులకు అందించి.. స్వదేశానికి వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నది. విదేశీయుల ప్రాంతీయ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఈ జాబితాను ఢిల్లీ పోలీసుల ప్రత్యేక శాఖకు అందించింది. జాతీయ మీడియా నివేదిక ప్రకారం.. జాబితాలో దీర్ఘకాలిక వీసాలు (%ూఎ%) కలిగి ఉన్న, మినహాయింపు పొందిన హిందూ పాకిస్తానీ జాతీయుల పేర్లు సైతం ఉన్నారు. ఈ జాబితా ధ్రువీకరణ కోసం సంబంధిత జిల్లా అధికారులకు అందించి.. వారంతా స్వదేశానికి తిప్పి పంపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మధ్య, ఈశాన్య జిల్లాల్లో పాకిస్తానీ జాతీయుల సంఖ్య ఎక్కువగా ఉన్నది. ఈ విషయంపై సమావేశం ఏర్పాటు చేశామని.. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించినట్లు ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు. పరిస్థితిని సీనియర్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లుగా తెలిపారు. ఢిల్లీలో నివసిస్తున్న ఈ పాకిస్తానీ పౌరుల గురించి సమాచారాన్ని సేకరించి, వీలైనంత త్వరగా భారతదేశం విడిచి వెళ్లేలా ఢిల్లీ పోలీస్, ఇంటెలిజెన్స్ బ్యూరో ప్రత్యేక శాఖ అధికారులు అప్పగించారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం సార్క్ వీసాలను రద్దు చేసింది. ఇప్పటికే వీసాలపై భారత్‌కు వచ్చిన వారంతా మే ఒకటో తేదీ వరకు దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేసిన విషయం విధితమే.ు

# పాక్ కవ్వింపు చర్యలు.. మరోసారి సరిహద్దులో కాల్పులు



శ్రీనగర్: సరిహద్దులో మరోసారి పాకిస్థాన్ కాల్పులకు పాల్పడింది. శనివారం మధ్య రాత్రి నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ సైనికులు కాల్పులు జరిపినట్లు భారత ఆర్మీ తెలిపింది. సరిహద్దు వెంబడి టుట్మారి గాలి, రాంపూర్ సెక్టార్లకు ఎదురుగా ఉన్న ప్రాంతాలలో పాకిస్థాన్ దళాలు కాల్పులకు పాల్పడటంతో వెంటనే అప్రమత్తమైన భారత సైన్యం కాల్పులకు తిప్పికొట్టింది. ఈ కాల్పుల్లో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. కాగా, పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పాక్ మాకు సంబంధం లేదంటూనే భారీగా సైన్యాన్ని సరిహద్దుకు తరలిస్తోంది. కాగా, ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో ఉగ్రవాదుల ఏరివేసేందుకు భారత ఆర్మీ ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తోంది. ఈక్రమంలో పాక్ కవ్వింపు చర్యలకు దిగుతోంది.

# కిన్నెరసాని.. చూసొద్దాం రండి..

### అలరారే ప్రకృతి అందాలకు నిలయం

### మినీ ఊటీని తలపించేలా సుందర దృశ్యాలు

### జింకల వీక్షణం.. బోటు షికారు ప్రత్యేకం

### వేసవి సెలవుల్లో ఓ రోజు గడిపేందుకు

### అద్భుతమైన ప్రదేశం



పాల్వంచ రూరల్: వేసవి సెలవులు వచ్చాయి. చిన్నారులు, పెద్దలు, మహిళలు వెళ్లేందుకు కిన్నెరసాని ప్రాంతం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. పచ్చదనాన్ని పంచే అడవులు, స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించే చెట్లు.. చెంగుచెంగున ఎగిరే వన్యప్రాణులు, గలగలా పారే సెలయేర్లు.. పక్షుల కిలకిలారావాలకు కిన్నెరసాని డీర్‌పార్కు చిరునామాగా నిలుస్తోంది. అడుగడుగునా ఆహ్లాదాన్ని పంచే జీవ వైవిధ్యం గల అటవీ అందాలతో మినీ ఊటీగా మారుతోంది కిన్నెరసాని పర్యాటక ప్రాంతం. కొండకోనలు, పచ్చని చెట్లు, జలాశయం, వన్యప్రాణులతో చూడచక్కని ప్రకృతి అందాలకు నిలయమైన కిన్నెరసానిలో పర్యాటకులను ఆకట్టుకునేలా పచ్చని పొదరిళ్లు, ఎత్తయిన కొండలు, గుట్టలు, జలాశయం, చూడచక్కని ద్వీపాలు కనిపిస్తాయి. పర్యాటకుల ఊహకు ఏమాత్రం తగ్గని రీతిలో ఇక్కడి ప్రకృతి సోయగాలు ప్రతీ ఒక్కరిని అలరిస్తాయి. ఈ సుందర దృశ్యాలను తిలకించేందుకు రాష్ట్ర నలుమూలలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు వస్తుంటారు. ముఖ్యంగా వేసవి సెలవుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడికి వస్తుంటారు.

### పర్యాటకులను ఆకర్షించేలా కాటేజీలు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 2015లో నీతి ఆయోగ్ పథకం కింద రూ.3.24 కోట్లు, ఎకో టూరిజం అభివృద్ధి కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.7.53 కోట్లు మంజూరు చేశాయి. ఆయా నిధులతో కిన్నెరసానిలో తొమ్మిది కాటేజీలు, అద్దాలమేడ నిర్మాణం చేపడుతున్నారు. కిన్నెరసాని రిజర్వాయర్‌లో పర్యాటకుల కోసం బోటు షికారు ఏర్పాటు చేశారు. ఇక్కడికి వచ్చిన పర్యాటకులు డీర్‌పార్క్‌లోని చుక్కల జింకలు, జలాశయం అందాలను చూసి.. మరోసారి రావడానికి ఉత్సాహం చూపుతుంటారు.

### అద్దాలమేడకు ఎంతో ప్రాముఖ్యం

కిన్నెరసాని పర్యాటక ప్రాంతంలో ఒకప్పుడు అద్దాలమేడకు ఎంతో ప్రాముఖ్యత ఉండేది. 1978లో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో అద్దాలమేడతో పాటు పలు కాటేజీలు నిర్మించారు. అయితే ఆ తర్వాత అద్దాలమేడను మావోయిస్టులు ధ్వంసం చేయడంతో కళావిహీనంగా తయారైంది. కాగా, కిన్నెరసానిని పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా అద్దాలమేడ పునరుద్ధరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన రూ,10.77 కోట్లు ఖర్చు చేశారు. శిథిలావస్థకు చేరిన అద్దాలమేడతో పాటు కాటేజీలను కూల్చి వాటి స్థానంలో కొత్తవి నిర్మించారు. రిజర్వాయర్ చుట్టూ ఎత్తయిన గుట్టపై రెండంతస్తుల్లో 9 కాటేజీలు, అద్దాల మేడ, ఫుడ్ కోర్టు నిర్మించారు.

### కిన్నెరసానికి ఎలా చేరుకోవాలంటే..

ఖమ్మం నుంచి భద్రాద్రి జిల్లా పాల్వంచకు 90 కిలోమీటర్లు ఉంటుంది. ఈ పట్టణానికి చేరుకున్నాక అంబేద్కర్ సెంటర్ నుంచి 12 కిలోమీటర్లు ప్రయాణిస్తే కిన్నెరసాని ప్రాజెక్టు వస్తుంది. అక్కడ ప్రకృతి అందాలతో నిండిన జలాశయం, జింకల పార్కు ఉంటాయి. కిన్నెరసానికి సమీపంలోని మందెరకలపాడు సమీప అటవీ ప్రాంతంలో జలపాతం ఉంది. ఇక్కడ నుంచి తిరిగి భద్రాచలం వెళ్లే మార్గంలో పెద్దమ్మతల్లి ఆలయం ఉంది. కాగా, కిన్నెరసాని చేరడానికి బస్ సౌకర్యం లేక ఆటోలను ఆశ్రయించాల్సిందే. వేసవి సెలవుల్లోనైనా బస్సు సౌకర్యం కల్పిస్తే కిన్నెరసానికి పర్యాటకుల సంఖ్య మరింతగా పెరుగుతుంది. ఇక వరంగల్ జిల్లా లక్నవరంలో ఏర్పాటు చేసినట్లుగా కిన్నెరసానిలో కూడా నీళ్ల మధ్య వంతెన నిర్మించి, ప్రత్యేక హోటళ్లు, వసతి గృహాలను నిర్మిస్తే పర్యాటకులను మరింతగా ఆకట్టుకోవచ్చు.

# కాలుష్యకాసారంగా కృష్ణా నది

### కృష్ణా జలాల్లో ప్రమాదకర బ్యాక్టీరియా

### మోతాదుకు మించి ఘనవ్యర్థాలు

### విచ్చలవిడిగా నదిలోకి పారిశ్రామిక వ్యర్థాలు, మురుగునీరు

### అడవుల నరికివేత, ఇష్టారాజ్యంగా గనుల తవ్వకమూ కారణం

### ఏపీపీసీబీ పరీక్షల్లో వెల్లడి

### శుద్ధి చేయకుండా తాగడం శ్రేయస్కరం కాదంటున్న నిపుణులు



మహారాష్ట్రలోని పశ్చిమ కనుమల్లో మహాబలేశ్వర్‌కు సమీపంలో జన్మించి, ఒంపు సొంపులతో బిరబిరా సాగుతూ కృష్ణా జిల్లా హంసలదీవి వరకు పరుగులిడే కృష్ణా నది తెలుగు రాష్ట్రాలకు జీవనాధారం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సాగు, తాగునీటి కోసం అధికంగా ఆధారపడేది కృష్ణా జలాలపైనే. నిత్యం నీరు పారే ఈ జీవ నది మానవ తప్పిదాల కారణంగా ఇప్పుడు కాలుష్యకాసారంగా మారింది. ఒకప్పుడు నేరుగా తాగేంత స్వచ్ఛంగా ఉన్న కృష్ణా నది నీరు ఇప్పుడు శుద్ధి చేయనిదే తాగకూడని దశకు చేరాయి. ఈ నది జలాల్లో క్షార స్వభావం, బయో కెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీవోడీ), ప్రమాదకర బ్యాక్టీరియా (ఫీకల్ కోలిఫారమ్), ఘన వ్యర్థాలు అధికంగా ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (ఏపీపీసీబీ) గత నెల (మార్చి)లో నిర్వహించిన పరీక్షల్లో వెల్లడైంది. కృష్ణా నీటిని శుద్ధి చేయకుండా తాగడం శ్రేయస్కరం కాదని నిపుణులు చెబుతున్నారు. శుద్ధి చేయకుండా తాగితే డయేరియా, చర్మ వ్యాధుల, ఇతర వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఈ నది పరీవాహక ప్రాంతంలో నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో మురుగునీటిని యథేచ్ఛగా వదిలేయడం, పారిశ్రామిక వ్యర్థాలను విడిచిపెట్టడం, అనేక ప్రాంతాల్లో నదినే డంపింగ్ యార్డ్‌గా మార్చేయడం వల్ల జలాలు కలుషితమవుతున్నాయి. అడవులను నరికివేయడం, గనులను ఇష్టారాజ్యంగా తవ్వడం వల్ల కూడా నది కలుషితమవుతోంది. పర్యవసానంగా కృష్ణా జలాలు నేరుగా తాగడానికి పనికి రాకుండా పోతున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కృష్ణా జలాల నాణ్యతపై ఏపీపీసీబీ ప్రతి నెలా పరీక్షలు చేస్తోంది. ఫిబ్రవరిలో నిర్వహించిన పరీక్షల్లో కృష్ణా జలాల్లో కాలుష్య తీవ్రత అధికంగా ఉన్నట్లు వెల్లడైంది. పీహెచ్ 7 శాతం లోపు ఉంటే ఆమ్ల స్వభావం.. 7 శాతం కంటే ఎక్కువ ఉంటే క్షార స్వభావం ఉన్నట్లు లెక్క. పీహెచ్ 7 ఉంటే స్వచ్ఛమైన నీరుగా లెక్క. కానీ.. కృష్ణా జలాల్లో పీహెచ్ 7 శాతం కంటే ఎక్కువగా ఉంది. అంటే జలాల్లో క్షార స్వభావం ఎక్కువ ఉన్నట్లు స్పష్టమవుతోంది. నీటిలో కరిగిన ఆక్సిజన్ (డీవో), బయో కెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీవోడీ) కూడా మోతాదుకు మించి ఉన్నట్లు వెల్లడైంది. తాగే నీటిలో అత్యంత ప్రమాదకరమైన ఫీకల్ కోలీఫామ్ బ్యాక్టీరియా వంద మిల్లీ లీటర్లకు ఒక్కటి కూడా ఉండకూడదు. కానీ.. కృష్ణా జలాల్లో వంద మిల్లీ లీటర్లకు 11 నుంచి 58 వరకూ ఈ బ్యాక్టీరియా ఉన్నట్లు తేలింది. నీటిలో ఘనవ్యర్థాలు వంద మిల్లీ లీటర్లకు 500 మిల్లీ గ్రాముల వరకూ ఉండవచ్చు. కానీ.. కృష్ణా నీటిలో ఘన వ్యర్థాలు అంతకంటే ఎక్కువ ఉన్నట్లు వెల్లడైంది. మురుగు నీటిని, పారిశ్రామిక వ్యర్థ జలాలను శుద్ధి చేయడం, వ్యర్థాలకు అడ్డుకట్ట వేయడం ద్వారా కృష్ణా నదిని స్వచ్ఛంగా మార్చవచ్చునని నిపుణులు చెబుతున్నారు.

**కృష్ణా జలాల నాణ్యతపై ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి మార్చిలో నిర్వహించిన పరీక్షల్లో వెల్లడైన ఫలితాలు..**

| ప్రదేశం | పరామితి (పారామీటర్) పీహెచ్ | డీవో (మి.గ్రా/లీటర్) | బీవోడీ (మి.గ్రా/లీటర్) | టీసీ (సంఖ్య/లీటర్) | ఎఫ్‌సీ (సంఖ్య/మిలీ) | టీడీఎస్ (మి.గ్రా/లీటర్) |
|---|---|---|---|---|---|---|
| సంగమేశ్వరం | 7.72 | 8.2 | 1.4 | 214 | 30 | 274 |
| శ్రీశైలం | 8.26 | 7.9 | 1.8 | 220 | 102 | 330 |
| వాడపల్లి | 7.39 | 7.3 | 2.6 | 150 | 21 | 580 |
| వేదాద్రి | 7.34 | 6.9 | 2.8 | 210 | 21 | 582 |
| అమరావతి | 7.56 | 6.8 | 2.7 | 210 | 20 | 510 |
| ప్రకాశం బ్యారేజ్ | 7.54 | 7.2 | 2.6 | 150 | 14 | 520 |
| హంసలదీవి | 7.77 | 6.5 | 2.6 | 75 | 11 | 11420 |

### బీఐఎస్ ప్రమాణాల మేరకు తాగు నీటికి కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిర్దేశించిన ప్రమాణాలు

1. పీహెచ్ 6.5 నుంచి 8.5 శాతం లోపు ఉండొచ్చు 2. డీవో (డిజాల్వ్‌డ్ ఆక్సిజన్) లీటర్ నీటికి 6 మిల్లీగ్రాముల కంటే ఎక్కువ ఉండాలి 3. బీవోడీ (బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్) లీటర్ నీటికి 2 మిల్లీగ్రాముల లోపు ఉండొచ్చు 4. టోటల్ కోలీఫామ్ (టీసీ-బ్యాక్టీరియా) 100 మిల్లీలీటర్ల నీటికి 50 లోపు ఉండొచ్చు 5. ఫీకల్ కోలీఫామ్ (ఎఫ్‌సీ-ప్రమాదకర బ్యాక్టీరియా) 100 మిల్లీలీటర్లకు నీటికి ఒక్కటి కూడా ఉండకూడదు 6. టీడీఎస్ (టోటల్ డిజాల్వ్‌డ్ సాలిడ్స్) లీటర్ నీటికి 500 మిల్లీగ్రాముల లోపు ఉండొచ్చు

# సింధూ ఒప్పందంపై నిపుణుల స్పష్టీకరణ

### సస్పెన్షన్ సాధ్యమే

### పూర్తిగా తిరస్కరించవచ్చు కూడా

### అంతర్జాతీయ చట్టాల్లో వీలుంది

పూర్తిస్థాయి యుద్ధాలు. కార్గిల్ వంటి దురాక్రమణలు. మరెన్నో లెక్కలేనన్ని దుశ్చర్యలు. గత 75 ఏళ్లలో భారత్‌పై పాకిస్తాన్ మతిలేని ఉన్మాద చర్యలు అన్నీ ఇన్నీ కావు. అయినా సామాన్య పాకిస్తానీలను దృష్టిలో పెట్టుకుని సింధూ జల ఒప్పందాన్ని భారత్ ఎప్పుడూ గౌరవిస్తూనే వచ్చింది. ఆర్థికంగానే గాక అన్నివిధాలా పతనావస్థకు చేరినా దాయాదికి ఇక బుద్ధి రాబోదని పహల్గాం దాడితో తేలిపోయింది. దాంతో ఓపిక నశించి పాక్‌కు శాశ్వతంగా బుద్ధి చెప్పే చర్యల్లో భాగంగా సింధూ ఒప్పందాన్ని భారత్ సస్పెండ్ చేసింది. ఏకపక్షంగా అలా చేసే అధికారం భారత్‌కు లేదంటూ పాక్ గగ్గోలు పెడుతోంది. ఇది తమపై యుద్ధ ప్రకటనేనంటూ ఆక్రోశిస్తోంది. అయితే అంతర్జాతీయ చట్టాల మేరకు భారత్ చర్య సబబేనని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషించడం మానుకోని పక్షంలో సింధూ ఒప్పందానికి నూకలు చెల్లుతాయంటూ పాక్‌ను భారత్ ఎన్నోసార్లు హెచ్చరించింది. సస్పెన్షన్‌కు సంబంధించి ఒప్పందంలో స్పష్టమైన నిబంధనలేవీ లేవు. పైగా అందులోని ఆర్టికల్ 12 ప్రకారం ఒప్పందానికి సవరణలు, ఇరుదేశాల ఆమోదంతో పూర్తిగా రద్దు మాత్రమే సాధ్యం. అలాంటప్పుడు సస్పెన్షన్ నిర్ణయాన్ని ఏ ప్రాతిపదికన తీసుకున్నారన్నది ప్రాధాన్యం సంతరించుకుంది. 1969 వియన్నా కన్వెన్షన్, ఇతర అంతర్జాతీయ న్యాయ ఒప్పందాల ప్రకారం అలా చేసేందుకు వీలుందని సీనియర్ అడ్వకేట్ నీరజ్ కిషన్ కౌల్ స్పష్టం చేశారు. 'పరిస్థితుల్లో మౌలిక మార్పులు'చోటుచేసుకున్న సందర్భాల్లో వియన్నా కన్వెన్షన్‌లోని ఆర్టికల్ 62 ప్రకారం ఒప్పందాన్ని పూర్తిగా తిరస్కరించడం కూడా సాధ్యమేనని మాజీ సింధూ జల కమిషనర్ పి.కె.సక్సేనా వివరించారు. ఈ విషయంలో ఇంకా మరెన్నో చర్యలు తీసుకునే అవకాశం కూడా భారత్‌కు ఉందని కూడా ఆయన స్పష్టం చేశారు.



### ఆర్టికల్ 62 ఏమంటోంది...?

ఒప్పందం కుదుర్చుకున్న నాటితో పోలిస్తే అనంతర కాలంలో పరిస్థితుల్లో తలెత్తే మౌలిక మార్పులకు సంబంధించిన నియమ నిబంధనలను వియన్నా కన్వెన్షన్‌లోని ఆర్టికల్ 62లో పేర్కొంటుంది. అవి ఒప్పంద సమయంలో ఊహించనివై, ఆ మార్పుల ప్రభావం వల్ల ఒప్పంద బాధ్యతలను నెరవేర్చలేని పరిస్థితులు తలెత్తితే ఒప్పందాన్ని సస్పెండ్ చేయవచ్చని అది చెబుతోంది. కనుక ఈ విషయంలో పాక్ చేసేదేమీ ఉండబోదని కౌల్ అన్నారు. "చివరికి అంతర్జాతీయ న్యాయస్థానం తలుపు తట్టినా లాభముండదు. నిరంతర ఉగ్ర దాడులు, ఫలితంగా భౌతిక, ఆర్థిక భద్రతకు, దేశ సార్వభౌమత్వానికి తలెత్తుతున్న ముప్పు ఒప్పంద పరిస్థితుల్లో మౌలిక మార్పులకు దారి తీసిందని భారత్ వాదించవచ్చు. సింధూ ఒప్పందం కుదిరిందే ఇరు దేశాల నడుమ స్నేహం, సద్భావనల స్ఫూర్తికి కార్యరూపమిచ్చేందుకు! పాక్ చర్యల నేపథ్యంలో ఆ పరిస్థితులుపూర్తిగా మారిపోయాయి" అని వివరించారు. పర్యావరణ సవాళ్లు, ఉగ్ర దాడుల నేపథ్యంలో ఒప్పందాన్ని సమీక్షించి మార్చుకోవాల్సిన అవసరముందని కొన్నేళ్లుగా భారత్ చెబుతోందని గుర్తు చేశారు.

### ఇవన్నీ చేయొచ్చు...

ఒప్పందం సస్పెన్షన్ వల్ల సింధూ బేసిన్ నదుల నీటి ప్రవాహ నెలవారీ డేటాను భారత్ ఇకపై పాక్‌తో పంచుకోవాల్సిన అవసరం లేదు. నీటి ప్రవాహాల ఉమ్మడి తనిఖీకి పాక్ అధికారులకు భారత్‌లోకి ప్రవేశం నిరాకరించవచ్చు. నీటి ప్రవాహాలను నియంత్రించడం వంటి కఠిన చర్యలకు కూడా తీసుకోవచ్చు. సింధూతో పాటు జీలం, చినాబ్, రావి, బియాస్, సట్లె జ్ నదుల ప్రవాహాలను కాల్వల వంటివాటిలోకి మళ్లించవచ్చు. వాటిపై డ్యాముల సామర్థ్యాన్ని పెంచడం ద్వారా మరింత నీటిని నిల్వ చేయవచ్చు. ఇలాంటి చర్యలతో పాక్‌లోకి వాటి ప్రవాహాన్ని నిరోధించవచ్చు. సింధూ బేసిన్‌కు సంబంధించి భారత్, పాక్ నడుమ పలు అంతర్జాతీయ వేదికలపై న్యాయపోరాటం సాగుతోంది. జీలం ఉపనది కిషన్‌గంగపై నిర్మిస్తున్న జల విద్యుత్కేంద్రం వంటివి వీటిలో ఉన్నాయి. ఆ వివాదాలన్నింటి నుంచీ ఇప్పుడు భారత్ ఏకపక్షంగా వైదొలగవచ్చు కూడా. వేసవి దృష్ట్యా సింధూ బేసిన్‌లోని నదీ ప్రవాహాలను భారత్ ఇప్పుడు ఏమాత్రం నియంత్రించినా తాగు, సాగునీరుతో పాటు జల విద్యుత్ తదితరాల కోసం పాక్ అల్లాడటం ఖాయమే.

## వాంకోవర్‌లో జనంపైకి దూసుకెళ్లిన కారు.. పలువురు మృతి




ఒట్టావా : కెనడాలోని వాంకోవర్‌లో వేడుక జరుపుకుంటున్న జనంపైకి కారు దూసుకెళ్లడంతో పలువురు మరణించారు. ఎంతమంది మరణించారన్న సమాచారం తెలియాల్సి వుంది. ఈ ఘటన స్థానిక కాలమానం ప్రకారం.. శనివారం రాత్రి 8.00 గంటల సమయంలో జరిగిందని పోలీసులు తెలిపారు. లాపు-లాపు వేడుక సందర్భంగా పలువురు ఫిలిప్పీన్స్ కమ్యూనిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో వాంకోవర్‌లోని ఇ-41 అవెన్యూ మరియు ఫ్రాసర్ వీధికి చేరుకున్న సమయంలో ఈ ఘటన జరిగింది. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదవశాత్తు జరిగిందా లేదా దాడి జరిగిందా అన్న అంశాన్ని అధికారులు నిర్ధారించాల్సి వుంది. నల్లటి ఎస్‌యువి కారు వేడుక కోసం అక్కడికి చేరిన జనసమూహంపై దూసుకువచ్చిందని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. డ్రైవర్ ఆసియా యువకుడని, మానసిక వికలాంగుడిగా కనిపిస్తున్నట్లు వెల్లడించారు. 16వ శతాబ్దానికి చెందిన వలసవాద వ్యతిరేకి, ఫిలిప్పీన్స్ నేత దాతు లాపు-లాపు జ్ఞాపకార్థం ప్రతి ఏటా ఏప్రిల్ నెలలో వేడుకను నిర్వహిస్తారు.వాంకోవర్ ఘటనపై కెనడా ప్రధాని మార్క్ కార్నీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన, గాయపడిన వారికి, ఫిలిప్పీన్స్ కమ్యూనిటీకి, వాంకోవర్‌లోని ప్రతి ఒక్కరికీ నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ఎక్స్‌లో పేర్కొన్నారు.

## విద్వేషాల బజారులో ప్రేమ దుకాణం తెరిచాం

### భారత్ సమ్మిట్ ప్లీనరీలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ



హైదరాబాద్ : దేశ రాజకీయాల్లో పాతతరం అంతరించిపోయిందనీ, మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో యువత రాజకీయాల్లోకి రావాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. 'విద్వేషాల బజారులో ప్రేమ దుకాణం తెరిచాం' అని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్య రాజకీయాల్లో చాలా మార్పులొచ్చాయన్నారు. గడిచిన పదేళ్లలో దేశంలో ఏం జరిగిందో అందరికీ తెలుసన్నారు. ప్రభుత్వ పాలసీలపై లోతుగా చర్చించాల్సి ఉందని చెప్పారు. చట్టసభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం కూడా రావడం లేదన్నారు. విపక్షాలు తమ గొంతు వినిపించేందుకు కొత్త వేదికలు వెతుక్కోవాల్సి వస్తోందని వివరించారు. శనివారం హైదరాబాద్‌లోని హెచ్‌ఐసిసి నోవాటెల్‌లో రెండోరోజు భారత్ సమ్మిట్ ప్లీనరీ ముగింపులో ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య రాజకీయాలు మారిపోయాయి. పదేళ్ల నాటి పరిస్థితులు ఇప్పుడు లేవన్నారు. మోడ్రన్ సోషల్ మీడియాతో అంతా మారిపోయిందనీ, ఇప్పుడంతా మోడ్రన్ రాజకీయమేనన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు నాలుగు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టానని గుర్తు చేశారు. పాదయాత్ర మొదట్లో తనతో కొద్ది మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. రోజులు గడుస్తున్న కొద్దీ తనతో వేలాది మంది నడిచారని గుర్తు చేశారు. ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రయత్నించి విజయం సాధించినట్టు తెలిపారు. దేశ ప్రజలకు ప్రేమను పంచేందుకు పాదయాత్రను మొదలు పెట్టామన్నారు. ఈ యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నట్టు చెప్పారు.

## పహల్‌గామ్ ఉగ్రదాడి కేసులో కీలక మలుపు..




న్యూఢిల్లీ: ప్రకృతి అందాల నడుమ అత్యంత సౌందర్యంగా ఉండే పహల్‌గామ్‌లో ఈ నెల 22వ తేదీన ఉగ్రవాదులు మారణహోమం సృష్టించారు. పర్యాటకులపై విచక్షణరహితంగా కాల్పులు జరిపి 28 మంది ప్రాణాలు తీశారు. ఈ ఘటన యావత్ భారతదేశాన్ని కుదిపేసింది. ఉగ్రవాదలకు వ్యతిరేకంగా అందరిని ఒక తాటిపైకి తెచ్చింది. ఉగ్రవాదులను, వారిని భారత్‌పైకి ఉసిగొల్పుతున్న పాకిస్థాన్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును భారత భద్రత బలగాలు, జమ్ము కశ్మీర్ పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నాయి. అయితే ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఎ)కి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అప్పగించింది. ఘటన జరిగిన సమయంలో ఉగ్రవాదులను చూసిన పర్యటకులను పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఉగ్రవాద నిరోధక సంస్థకు చెందిన పోలీస్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో విచారిస్తున్నట్లు ఎన్ఐఎ అధికారులు తెలిపారు. పహల్‌గామ్‌లోకి ప్రవేశించే, బయటకు వెళ్లే మార్గాలను ఫోరెన్సిక్ బృందం సహాయంతో తనిఖీలు చేస్తున్నట్లు ఎన్ఐఎ అధికారులు తెలిపారు. ఘటనస్థలంలో తీసుకున్న ఫోటోలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని.. ఎవరైనా అనుమానితులను గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుంది: ప్రధాని మోడీ



న్యూఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడిపై మరోసారి ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. మన్ కీ బాత్ 121వ ఎపిసోడ్‌లో ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ.. దేశాన్ని, ప్రపంచాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కాశ్మీర్ లో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక.. దాన్ని నాశనం చేయడానికి శత్రువులు ప్రయత్నించారని చెప్పారు. ఉగ్రదాడిపై అంతా అగ్రహంతో రగిలిపోతున్నారని అన్నారు. ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుందని.. ఉగ్రవాదులకు ధీటైన సమాధానం ఇస్తామని హెచ్చరించారు. ఉగ్రవాదంపై పోరాటంలో అన్ని పౌరుల ఐక్యత అత్యంత ముఖ్యమైందని..కష్టకాలంలో దేశం మొత్తం ఏకతాటిపై నిలిచిందన్నారు. ఈ పోరాటంలో భారత లోని 1.4 బిలియన్ల ప్రజలకు ప్రపంచం అండగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాశ్మీర్‌లో శాంతి తిరిగి వస్తోందని, పర్యాటకుల సంఖ్య పెరుగుతోందని, అభివృద్ధి పనుల్లో పురోగతి ఉందని మోడీ అన్నారు. కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు.

# కొల్లేరు పక్షులను, ప్రజలనూ కాపాడుకోవాలి



ఆసియాలో పెద్దదైన సహజసిద్ధ మంచినీటి సరస్సు కొల్లేరు. పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల నడుమ 10 మండలాల్లో లోతట్టు గ్రామాలు (బెడ్) 46, చేర్చి ఉన్న గ్రామాలు (బెల్ట్) 74తో సహా 120 గ్రామాలలో 77 వేల ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉంది. 5 లక్షలకు పైగా జనాభా నివశిస్తున్నారు. జిల్లాల పునర్విభజనలో అత్యధిక భాగం ఏలూరు జిల్లాకు వచ్చింది. వందల రకాల పక్షులు లక్షలాదిగా ఆవాసముంటున్నాయి. కొన్ని వేల కిలోమీటర్ల దూరంలో వున్న సైబీరియా పక్షులు సైతం వలస వస్తుంటాయి. అలాంటి కొల్లేరు నేడు కాలుష్యమయం అయింది. దీనికితోడు ఆక్వా మాఫియా కొల్లేరునంతా ఆక్రమించి చేపల చెరువులు తవ్వేసింది. దీంతో కొల్లేరు గమనానికి ఆటంకం ఏర్పడి బుడమేరు సైతం పొంగి విజయవాడ నగరాన్ని ముంచెత్తింది. చిత్తడి నేలల పరిరక్షణ కరవైంది. పక్షులకు ఆవాసంగా ఉన్న కొల్లేరు అభయారణ్యం కనుమరుగౌతున్నది. లాభాలే పరమావధిగా ఉన్న పరిశ్రమల యజమానులు మురికి జలాల శుద్ధి ప్లాంటేషన్లు ఏర్పాటు చేయనందున, చేసినా నిర్వహించనందున వ్యర్ధ జలాలు యథావిధిగా కొల్లేరులోకి వదులుతున్నారు. కొల్లేరు పరిసరాల్లోని ఆక్వా చెరువులో వాడే కోళ్ళ వ్యర్థాలు, జలాలు ఇందులోనే కలుస్తున్నాయి. ఈ కాలుష్యాన్ని అరికట్టే చర్యలు ఏ ప్రభుత్వాలూ తీసుకున్న దాఖలాలు లేవు. కొల్లేరు 3వ కాంటూరు పైబడి 40 వేల ఎకరాల భూములున్నాయి. వీటిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 146 సొసైటీల కింద 17 వేల ఎకరాలున్నాయి. మిగిలినవి పట్టా భూములు. కొల్లేరు ప్రజలు అత్యధికులు ఈ సొసైటీ భూములు లేదా జిరాయితీ భూములు ఎకరం నుండి అరెకరం కల్గినవారే అత్యధికులు. చేపల వేట, వ్యవసాయ కూలీ పనులతోపాటు ఈ భూముల్లో చేపల చెరువులే కొల్లేరు ప్రజలకు ఆధారం. తమ రాజకీయ ప్రయోజనాల కోసం, పర్యావరణ పరిరక్షణ పేరుతో 2005లో నాటి చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన 120 జీవోనే ఈ పరిస్థితికి మూలమైంది. ఈ జీవో ఆధారంగా రాష్ట్రంలో కొందరు పర్యావరణ పరిరక్షణ కోసమంటూ సుప్రీం కోర్టుకెక్కారు. దీంతో సుప్రీంకోర్టు పర్యావరణ పరిరక్షణ, చిత్తడి నేలల పరిరక్షణకు యు.ఎన్.ఓ. తీర్మానం, పక్షుల పరిరక్షణ ఆధారంగా కొల్లేరులో 5వ కాంటూరులో ఆక్వా చెరువులు తొలగించాలి, అభయారణ్య నిబంధనలు కఠినంగా అమలు చేయాలని ఆదేశించింది. పదో కాంటూరు వరకు సున్నిత ప్రాంతంగా గుర్తించి పరిరక్షించాలని చెప్పింది. ఇది స్థానిక ప్రజల మనుగడకు ప్రశ్నార్ధకంగా మారింది. ఎన్నికల సందర్భంగా కొల్లేరును 3వ కాంటూరుకు కుదిస్తామని భీమవరం సభలో ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. గత అసెంబ్లీలో ఈ మేరకు తీర్మానం చేశారు. బాంబులతో చెరువుల తొలగింపు సందర్భంగా నాటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఎకరాకు లక్ష రూపాయలు పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. ఇవేవీ అమలుకు నోచుకోలేదు. 3వ కాంటూరుకు కుదించడమెలా ఉన్నా 10వ కాంటూరు వరకూ సున్నిత పర్యావరణ పరిరక్షణ ప్రాంతంగా విస్తరిస్తున్నారు. ఇందుకు ఎన్నికల ముందు, తర్వాత గ్రామ సభలు తూతూ మంత్రంగా జరిపారు. ఇదే జరిగితే ఏలూరు, ఆకివీడు పట్టణాలు సహా 89 గ్రామాలు మొత్తం అభయారణ్య నిబంధనల కిందకు వస్తాయి. అపుడు పూర్తిగా ప్రజల రోజువారీ జీవనమంతా అటవీశాఖ అధీనంలోకి వెళ్తోంది. అన్ని సందర్భాలలోనూ పాలక పార్టీలన్నీ కొల్లేరు ప్రజల పట్ల మోసపూరితంగా వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రజల పక్షం. అధికారంలో ఉంటే నిరంకుశత్వం లేదా మాయమాటలు, భ్రమలతో అప్పటికప్పుడు తాత్కాలికంగా గట్టెక్కించే చర్యలతో చేతులు దులుపుకుంటున్నారు. అన్ని సందర్భాల్లోనూ సిపిఎం శాస్త్రీయమైన, ప్రజల పరిరక్షణ వైఖరితో కొల్లేరు ప్రజలకు దన్నుగా నిలుస్తున్నది. భారీ వర్షాల కాలంలో కొల్లేరే కాకుండా ఇతర ప్రాంతాలకు కూడా వరద ముంపు రాకుండా ఉండలన్నా, ప్రజలు, పక్షులు రక్షించబడాలన్నా ఇప్పటికే జస్టిస్ మిత్రా, శ్రీరామకృష్ణయ్య కమిటీలు లోతైన పరిశీలనతో తగు పరిష్కారాలు చెప్పాయి. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే వాటిని అమలు చేయాలి. ఫ్యాక్టరీలు, మున్సిపాలిటీల వ్యర్ధ జలాలు రాకుండా అరికట్టాలి. ఏరులు, కాల్వల పూడికలు తీసి, వెడల్పు చేయాలి. కొల్లేరును 3వ కాంటూరుకు కుదించాలి. ఆ ప్రాంతంలో పక్షుల పరిరక్షణకు, పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. 3వ కాంటూరుపైన ఉన్న భూముల్ని పేదలకు పంచాలి. జిరాయితీ, సొసైటీ భూముల్లో సాగుకు అనుమతించాలి. ఈ ప్రాంత ప్రజలకు సురక్షిత మంచినీటి సరఫరాకు ప్రత్యేక వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేయాలి. అన్ని గ్రామాల్లో రోడ్లు నిర్మించాలి. ఉపాధి హామీ పనులు ప్రత్యేకంగా 200 రోజులకు పెంచి అమలు చేసి కొల్లేరు ప్రజల్ని ఆదుకోవాలి. వీటన్నిటితోపాటు ప్రస్తుతం సుప్రీంకోర్టు గ్రీన్ ట్రిబ్యునల్‌లో సాగుతున్న వ్యాజ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతివాదులుగా చేరి ప్రజల పక్షాన మాట్లాడాలి. 3వ కాంటూరుకు కుదించేలా శాశ్వతంగా ఓ చట్టాన్ని తీసుకురావాలి. ఇందుకు కొల్లేరు ప్రజలు నాటి పోరాట స్ఫూర్తితో ఐక్యం కావాలి.

# సుప్రీంకోర్టు జోలికి రాకండి!



భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, బిజెపి నాయకులు సుప్రీంకోర్టు మీద విషపూరిత దాడిని ప్రారంభించారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు అంగీకారం తెలుపకుండా అడ్డుపడుతూ తమిళనాడు గవర్నర్ అనుసరిస్తున్న రాజ్యాంగ విరుద్ధమైన పోకడల గురించి సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ దాడులు మొదలయ్యాయి. ఆ తర్వాత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) నాయకత్వంలోని ధర్మాసనం వక్ఫ్ చట్టానికి సంబంధించి తాత్కాలిక ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఉపరాష్ట్రపతి ధన్కర్ న్యాయమూర్తులు 'ఎలాంటి జవాబుదారీతనం లేని', 'సూపర్ పార్లమెంటు'గా తయారయ్యారని ఆరోపించారు. 'వారికి ఈ దేశపు చట్టాలు వర్తించవని' వాకృచ్చారు. అంతేగాక సంపూర్ణ న్యాయం జరిపించేందుకుగాను కోర్టుకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తున్న 142 అధికరణం 'ప్రజాస్వామిక శక్తులపై అణు క్షిపణి' లాగా తయారయ్యిందని కూడా సెలవిచ్చారు. బిజెపి ఎంపి నిశికాంత్ దుబే మరింత పైత్య ప్రకోపంతో సిజెఐ సంజీవ్ ఖన్నా లక్ష్యంగా దాడి చేశారు. ఆయనే "దేశంలో అన్ని అంతర్యుద్ధాలకు" కారకుడు అవుతున్నారని దాడి చేశారు. సుప్రీంకోర్టే చట్టాలు చేసేటట్లయితే పార్లమెంటును మూసుకోవాలని కూడా ఆ ఎంపి మాట్లాడారు. న్యాయ వ్యవస్థ, పార్లమెంటు తనకు లోబడి వుండాలని ధన్కర్, ఆయన బృందం కోరుకుంటోంది. ఇది రాజ్యాంగ నిర్దేశాలకు వ్యతిరేకమైన విషయం. చట్టసభలు రూపొందించిన శాసనాలను సమీక్షించేందుకు, అవి రాజ్యాంగానికి అనుగుణంగా ఉన్నాయా లేదా అని సమీక్షించేందుకు సుప్రీంకోర్టుకు అధికారం ఉంది. రాజ్యాంగ సవరణలు కూడా దాని 'మౌలిక స్వభావం' పరిధిలో వున్నాయా అని సుప్రీంకోర్టు సమీక్షించవచ్చు.

### అసలు కారణం

బిజెపి, పక్షపాతంతో దానికి వంత పాడే ఉపరాష్ట్రపతి వంటి మద్దతుదారులు దీన్ని జీర్ణించుకోలేకపోతున్నారంటే ఇటీవల సుప్రీంకోర్టు ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన చారిత్రక తీర్పు కారణం. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి శాసనసభ ఆమోదించిన తీర్మానాలకు అంగీకార ముద్ర వేయకుండా తొక్కి పట్టడాన్ని, తర్వాత వాటిని రాష్ట్రపతికి పంపించడాన్ని విచారించిన కోర్టు ఈ తీర్పునిచ్చింది. గవర్నర్ అనుసరిస్తున్న ఈ తీరు చట్టరీత్యా తప్పని, చట్ట విరుద్ధమని ప్రకటించింది. ఆయన ఇలా తొక్కి పట్టిన 10 బిల్లులను ఆమోదించినట్టే పరిగణించాలని 142 అధికరణం మేరకు ప్రకటించింది. ఈ విషయం న్యాయస్థానం సరైన రీతిలో జోక్యం చేసుకుని గవర్నర్ రాజ్యాంగ విరుద్ధ చర్యను చక్కదిద్దింది. బిజెపి యేతర రాష్ట్ర ప్రభుత్వాలున్న చోట్ల జోక్యం చేసుకుని ఆటంకాలు కల్పించేందుకు గవర్నర్లను పనిముట్లుగా వాడుతున్న బిజెపి కి ఇది కార్యనిర్వాహక వర్గం, పార్లమెంటు అధికారాల ధిక్కారంగా కనిపించింది. కేంద్రంలోని బిజెపి నేతృత్వ ప్రభుత్వం అనుసరించే ఈ నిరంకుశ ధోరణులనే ఇప్పుడు సుప్రీంకోర్టులో జయప్రదంగా సవాల్ చేయబడ్డాయి.

### వక్ఫ్ చట్టంలో తప్పులు

వక్ఫ్ సవరణ బిల్లు విషయంలో ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా అధ్యక్షతన గల త్రిసభ్య ధర్మాసనం మొదట్లోనే ఆ చట్టంలోని కొన్ని అంశాలు, ఒక మత బృందానికి లేదా అల్ప సంఖ్యాకులకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉల్లంఘించేవిగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. 'వినియోగంలో వక్ఫ్' అన్న భావనను పూర్తిగా లేకుండా చేసే తప్పు నిబంధనలను కోర్టు గమనంలోకి తీసుకుంది. ఈ చట్టం అమలుకు వచ్చేట్లయితే దీని ద్వారా ఒక్క పోటుతో వేలకు వేల వక్ఫ్ ఆస్తులు చెల్లకుండా పోతాయని పేర్కొంది. వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులను ఎలా నియమిస్తారని కోర్టు ప్రశ్నించింది. దేవాలయాల ట్రస్టులు బోర్డులలో ముస్లింలను నియమించవచ్చునా అని అడిగింది. వక్ఫ్ ఆస్తులపై వివాదాల పరిష్కారంలో కలెక్టర్ల పాత్రపై కూడా ప్రశ్నలు వేసింది. ఈ విషయంలో మధ్యంతర ఉత్తర్వు రాకుండా అడ్డుకునేందుకోసమే సొలిసిటర్ జనరల్ కోర్టు తుది నిర్ణయం చేసే వరకు కేంద్రం వినియోగంలో వక్ఫ్ అన్న అంశాన్ని మార్చబోదని అధికారికంగా చెప్పారు. కోర్టు తదుపరి విచారణ మే 5వ తేదీన జరగనుంది.

### న్యాయ వ్యవస్థకు బెదిరింపులు

వక్ఫ్ చట్టంపై కోర్టు తీసుకున్న ఈ వైఖరి కరుడుగట్టిన నిశికాంత్ దుబే వంటి బిజెపి నేతలకు దురాగ్రహానికి కారణమైంది. ఉన్నత న్యాయ వ్యవస్థను బెదిరించేవిగా, ఒత్తిడి చేసేవిగా వారి వ్యాఖ్యలను చూడవలసి ఉంది. వారి మాటలను సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఖండించింది. అవి ప్రధాన న్యాయమూర్తిని అవమానించే విధంగా ఉన్నాయని పేర్కొంది. దుబేపై కోర్టు ధిక్కార చర్యల పిటిషన్‌కు అనుమతినివ్వాలని అటార్నీ జనరల్‌ను అభ్యర్థించింది. అన్ని రాజ్యాంగ వ్యవస్థలను తన అదుపులోకి తెచ్చుకోవాలనే నిరంకుశ ప్రయాణంలో సుప్రీంకోర్టును కూడా వదిలిపెట్టడంలేదు. ఏమైనా ఎన్ని ప్రయత్నాలు చేసినా అది ఉన్నత న్యాయవ్యవస్థను పట్టుకోలేకపోయింది. అది పూర్తిగా లోబడేలా చేసుకోలేక పోయింది.

### స్వతంత్రతను కాపాడుకోవాలి

ఇటీవల కాలంలో సుప్రీంకోర్టు కేంద్ర ఏజెన్సీలు లక్ష్యంగా చేసుకున్న వారి హక్కులను, బెయిల్ మంజూరును కాపాడే విధంగా తీర్పులు వెలువరించింది. దీంతోపాటు రాష్ట్రాల శాసనసభల హక్కులను కాపాడే విధంగా, గవర్నర్ల అధికార దుర్వినియోగాన్ని అడ్డుకునే విధంగా వ్యవహరించింది. ముస్లింల హక్కులను కాలరాచే చర్యలతో కోర్టు ఏకీభవించలేదనే విధంగా కూడా సంకేతాలు వెలువడ్డాయి. వీటి ఫలితంగానే ఉన్నత న్యాయస్థానంపై మరోసారి దాడి మొదలైంది. అన్ని ప్రజాస్వామ్య శక్తులు గొంతు కలిపి న్యాయ వ్యవస్థ స్వతంత్రతను కాపాడేందుకు ముందుకు రావాల్సిన సమయం. ఇది సుప్రీంకోర్టును వదిలిపెట్టండి అని నినదించాల్సిన సమయం.

# విద్యా కుసుమాలు!



'ఎదగడానికెందుకురా తొందరా-ఎదర బతుకంతా చిందర వందరా..' అంటారు ఒక సినీ గీతంలో ఆరుద్ర. విద్యార్థి దశలో ఎదుర్కొనే పరీక్షలు, వాటిని అధిగమించడానికి పడే తిప్పలు వేసే తెల్లమొఖాలను కూడా ఈ పాటలో ఆయన ప్రస్తావిస్తారు. 'మ్యాటనీ ఆట ఉంది. బోటనీ పాఠముంది సోదరా, ఏది బెస్టురా.?.. అంటే 'ఉందిగా సెప్టెంబర్..మార్చిపైనా..' అంటూ వాయిదా పద్ధతులను తలచుకునే తరం కూడా మారింది. ఇప్పటి విద్యార్థులకు పరీక్షలు వాటి ఫలితాలు జీవన్మరణ సమస్యలుగా మారాయి. నూటికి నూరు శాతం మార్కులు, అత్యుత్తమ ర్యాంకులు కొలబద్దలుగా నిలిచాయి. పోటీ ప్రపంచపు తూకపు రాళ్లలో ఒక్క గ్రాము అటు ఇటూ అయినా విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల తరువాత నలుగురు, ఇంటర్మీడియట్ ఫలితాల తరువాత ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు వచ్చిన వార్తలే నిదర్శనం. వెలుగు చూడనివి ఇంకొన్ని ఉండవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక విద్యార్థి బలవన్మరణం పాలవుతున్నాడు. వీరిలో అత్యధికులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు చెందిన వారేనన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్.సి.ఆర్.బి) గణాంకాల ప్రకారం 2014 నుండి 2022 వరకు రాష్ట్రంలో 3,690 మంది విద్యార్థులు (వీరిలో 1,609 మంది బాలికలు) అర్ధాంతరంగా జీవితాలను ముగించారు. ఈ ఎనిమిదేళ్ల కాలంలో కారణాలు ఏవైనా విద్యార్థుల ఆత్మహత్యలు 72 శాతం రాష్ట్రంలో పెరిగాయి. ఇటీవల పాత్రికేయులు ఇదే విషయాన్ని విద్యాశాఖ మంత్రి లోకేష్‌తో ప్రస్తావించగా, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయాన్ని అంగీకరిస్తూనే 'దానికో ప్యాట్రన్ (పద్ధతి) లేదని చెప్పారు. విద్యావ్యవస్థకు దాపురించిన ఈ దుస్థితికి కారణాలను ఆయన చెప్పలేదు. 'డబ్బుకు లేదే సిగ్గు, ఎగ్గు, న్యాయం అదుంటే ఏ పనైనా ఖాయం' అని ఒక సినీ కవి రాస్తారు. ఉదారవాద ఆర్థిక సంస్కరణల యుగంలో అన్నింటికి డబ్బే కొలబద్ద! హద్దుల్లేని పెట్టుబడి లాభాల వేటలో ఖండాంతరాలు దాటి పరుగులు తీస్తుంటే, విద్య, వైద్యం, గౌరవప్రదమైన జీవితం వంటి కనీస అవసరాలు సామాన్యులకు ఎండమావులుగా మారుతున్నాయి. వాటి కోసమే తల్లిదండ్రులు తమ చిన్నారులను పరీక్షల, ర్యాంకుల ఎడారుల్లో పరుగులు పెట్టిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులు, అధ్యాపకులదీ ఇదే స్థితి. ఎప్పటికప్పుడు కొత్త ర్యాంకర్లను ఉత్పత్తి చేయకుంటే వేలాడుతున్న కత్తి వారి మెడమీద పడటం ఖాయం! ఈ భయోత్పాత స్థితే అభం, శుభం తెలియని పసిపిల్లలకు మరణశాసనమౌతోంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం పూచీ పడాలి. వాటిని ప్రాథమిక హక్కులుగా మార్చాలి. ఈ స్ఫూర్తిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి, వారిని కదిలించే బాధ్యతను అభ్యుదయ శక్తులు తీసుకోవాలి. భవిష్యత్తు పట్ల భయంలేని సమాజంలోనే కదా వేల ఆలోచనలు వికసించేది! 'వేర్ ద మైండ్ ఈజ్ వితవుట్ ఫియర్' అంటారు విశ్వకవి రవీంద్రుడు! పుట్టగానే పరిమళించే పువ్వుల పక్కనే, ఒక్క పుట్టుకలోనే రెండు జన్మలెత్తి ఇంద్రధనస్సు రెక్కలు తొడుక్కున్న సీతాకోకచిలుకలు ఉంటాయి. ఆ సీతాకోకచిలుకలు లేకుంటే, వాటి కష్టమే లేకుంటే పువ్వులెక్కడీ జీవరాశి మనుగడ ఎక్కడీ ప్రకృతిలో ప్రతి జీవికి తనదైన ప్రత్యేక నైపుణ్యం ఉంటుంది. మనుషులకు, విద్యార్థులకూ అంతే! పాఠశాల దశలో అష్టకష్టాలు పడిన ఐన్‌స్టిన్, థామస్ అల్వా ఎడిసన్, మన భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌లు సాధించిన ఘనతలే దీనికి ఉదాహరణలు. 'కృషి ఉంటే మనుషులు రుషులు (మేధావులు) అవుతారు మహా పురుషులవుతారు తరతరాలకు తరగని వెలుగవుతారు. ఇలవేలుపులౌతారు.' అంటే ఇదే! తమకు నచ్చిన అంశంపై విద్యార్థులు దృష్టి సారించాలి. పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలి. అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత! ఆ బాధ్యతను అవి నెరవేర్చకుంటే నిలదీయాలి. పిరికితనం మాని పోరాడాలి! 'అధ్యయనం పోరాటం! విద్యార్థి లోకపు నినాదంగా మారాలి! అప్పుడు మాత్రమే నిర్భీతితో విద్యా కుసుమాలు వికసిస్తాయి.యువతరం శిరమెత్తుతుంది. నవతరం గళం విప్పుతుంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com